ఆదివారం, తెలంగాణ
18 జనవరి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# మత్స్యకారుల సంక్షేమానికి రేవంత్ సర్కార్ కృషి చేయాలి..!

## గంగపుత్ర సంఘాల జిల్లా అధ్యక్షులు పల్లికొండ ప్రవీణ్..



**మెట్ పల్లి జనవరి:17 (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాలలో వెనుకబడిన గంగపుత్రుల సంక్షేమానికి కృషి చేయాలని గంగపుత్ర సంఘాల జగిత్యాల జిల్లా, అధ్యక్షులు పల్లికొండ ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు. శనివారం గంగపుత్ర మండల అధ్యక్షుడు కంతి హరి కుమార్ ఆధ్వర్యంలో వెల్లుల గ్రామంలో ని సంఘ భవనంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి మండలంలోని తొమ్మిది గ్రామాలకు చెందిన గంగపుత్ర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ మేరకు పల్లికొండ ప్రవీణ్ మాట్లాడుతూ, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో మాజీ సీఎం కేసీఆర్ రాజేసిన కులాల కుంపటిలో తెలంగాణలో ఎంతోమంది మత్స్యకారులు ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు అప్పటి మాజీమంత్రి ఈటల రాజేందర్ ప్రోద్భలంతో చెరువులు, కుంటలపై అన్య కులస్తుల ఆధిపత్యం పెరిగి మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారని, దానికి తోడు ప్రతి ఏడాది వర్షాకాలం ఆరంభంలో జరగాల్సిన టెండర్ల ప్రక్రియ నిలిచిపోవడం గంగపుత్రుల ఉపాధికి పెను విఘాతంగా మారిందని అన్నారు. ఈ ఏడాది సమృద్ధిగా కురిసిన వర్షాలతో చెరువులు, కుంటలు నిండుకుండలా మారినా.. చేప పిల్లల పంపిణీ అటకెక్కడంతో, మత్స్యకారుల పరిస్థితి అగమ్య గోచరంగ మారిందని అన్నారు. పాలకుల నిర్లక్ష్యం. అధికారులు అలసత్వం గంగపుత్రులకు శాపంగా మారిందని, ఎన్ని ప్రభుత్వాలు మారినా మత్స్యకారుడి తలరాత మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో వెనుకబడిన గంగ పుత్రులు చివరకు చెరువులు, కుంటల పై అన్య కులస్తుల ఆధిపత్యాన్ని ఎదుర్కోవాల్సి రావడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం.. అనేక సమస్యలతో సతమతమవుతున్న మత్స్యకారుల అభివృద్ధికి పెద్ద పీట వేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గంగపుత్ర సంఘాల అధ్యక్షులు మరియు ప్రతినిధులు హైకోర్టు అడ్వకేట్ పల్లికొండ అరవింద్, మంచాల జలపతి, బొబ్బిలి టేల రాజయ్య, పర్రె శంకర్, వన్నెల నరసయ్య, ఆర్మూర్ రమేష్, పల్లికొండ భూమేష్, ఆర్మూర్ గంగాధర్, మేడిపల్లి రవి, రమేష్, శేఖర్, గంగాధర్, కిషన్, బొబ్బిలి చిన్న రాజయ్య, దావని శ్రీనివాస్, గోపి, మూట అశోక్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ఎదగాలి..!



**పాలేరు, జనవరి 17( నినాదం):** గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలని అమ్మగూడెం పంచాయతీ సర్పంచ్ పొట్ట లక్ష్మి సూచించారు. గ్రామంలో నిర్వహించిన షటిల్, వాలీబాల్, క్రికెట్ పోటీలలో విజేతలకు శనివారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.గ్రామీణ క్రీడల వలన యువత మధ్య స్నేహభావం పెంపొందిస్తుందని అన్నారు. గ్రామీణ క్రీడాకారులను గుర్తించి వారిని ప్రభుత్వం ప్రోత్సాహించాలని కోరారు. క్రీడల వలన గ్రామీణ యువత లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తి వెలుగులోకి వస్తుందన్నారు. యువత చెడు మార్గాలను వదిలేసి.సమాజ సేవా వైపు పయనించాలని సూచించారు. క్రీడల నిర్వహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసంశెట్టి వేణు. వార్డు సభ్యులు అడపాల వెంకటేశ్వర్లు,కొత్త వెంకటేశ్వర్లు. గ్రామ పెద్దలు పొట్ట చంద్రశేఖర్, వాసంశెట్టి రవి,శంకర్రావు,పసుపులేటి నరసింహారావు,సుంకర నరసింహారావు,సాయి, చింటూ,వాసంశెట్టి ఆజయ్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ దండే విఠల్



**కాగజ్ నగర్ జనవరి 17(నినాదం):** ఈ నెల 19న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కాగజ్ నగర్ పట్టణంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఎమ్మెల్సీ దండే విఠల్ మంత్రి పర్యటించబోయే వివిధ ప్రాంతాలను స్వయంగా సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పర్యటన సందర్భంగా ప్రజలకు మరియు ట్రాఫిక్ పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ అధికారులకు సూచించారు. ముఖ్యంగా భద్రతా పరంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖను కోరారు. మంత్రి హాజరయ్యే సభలు ప్రారంభోత్సవ కార్యక్రమాల వద్ద అన్ని వసతులు ఉండేలా చూడాలని స్థానిక నేతలకు,అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులుముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం

**మెట్‌పల్లి జనవరి 17:(నినాదం):** మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన కుంట రాజం అనే వ్యక్తి అనారోగ్యం కారణం వల్ల చికిత్స కోసం మెట్ పల్లి పట్టణంలోనీ శ్రీ శ్రీనివాస హాస్పిటల్ లో చేరాడు, రక్త కణాలు తక్కువగా ఉన్నాయని, అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం కావాలని, వైద్యులు వారి కుటుంబ సభ్యులకు తెలిపారు.



కుటుంబ సభ్యులు,బంధువులు, ఏ పాజిటివ్ రక్త దాత కోసం వెతకగా, పట్టణానికి చెందిన హిందుస్తాన్ పాన్ షాప్ యజమాని అమీర్ అల్లీ, రక్తదాత ముందుకు వచ్చి రాధ్య బ్లడ్ బ్యాంక్ కు, శనివారం వెళ్లి ఏ పాజిటివ్ రక్తాన్ని రక్తదానం చేశాడు. అత్యవసర సమయంలో రక్త దానం చేసిన అమీర్ అల్లీ నీ ,మాజీ కౌన్సిలర్ మహ్మద్ షాకీర్ సిద్ధికి, రోగి బందువులు, తోటి మిత్రులు, అభినందించారు. వారి వెంట తదితరు ఉన్నారు.

## ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన వార్డు ఇంచార్జ్

**మెట్ పల్లి జనవరి:17 ( నినాదం):** పట్టణంలోని 15వ వార్డులో జరిగిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను శనివారం వార్డు బీజేపీ ఇంచార్జ్ అరిగెల రాకేష్ పర్యవేక్షించారు. గత కొన్ని రోజులుగా 15వ వార్డులో పారిశుధ్య పనులు సక్రమంగా



జరగడం లేదని గుర్తించిన వార్డు బీజేపీ ఇంచార్జ్ అరిగెల రాకేష్ సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది వచ్చి ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులను చేపట్టారు. మురికి కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించారు. వార్డులో పలు కాలనీల్లో రోడ్డుపై పడి ఉన్న బండరాళ్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. కాగా పారిశుద్ధ్య పనుల నిర్వహణకు సహకరించి సమస్య పరిష్కారానికి కృషిచేసిన వార్డు బీజేపీ ఇంచార్జ్ అరిగెల రాకేష్, మున్సిపల్ సిబ్బందికి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగుల రంజిత్, కురుమశెట్టి జనార్దన్, దడివె నితిన్, ప్రజలు పాల్గొన్నారు.

## హుజురాబాద్ జిల్లా సాధనకై గర్జించిన జేఏసీ




- అంబేద్కర్ చౌరస్తా వద్ద
- ఒకరోజు నిరాహార దీక్ష



**జమ్మికుంట, జనవరి 17( నినాదం) :** హుజురాబాద్ను ప్రత్యేక పీవీ జిల్లాగా ప్రకటించాలనే డిమాండ్ మరోసారి ఉవ్వెత్తున ఎగసిపడింది. శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద 'హుజురాబాద్ పీవీ జిల్లా సాధన సమితి' ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు భారీ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని నాయకులు హుజురాబాద్ పీవీ జిల్లా కావాలని నినాదాలు చేశారు. దీక్షను ఉద్దేశించి జిల్లా సాధన సమితి కన్వీనర్ బిమోజు సదానందం మాట్లాడుతూ.. హుజురాబాద్ జిల్లా ఏర్పాటుకు అవసరమైన అన్ని భౌగోళిక, పరిపాలనా సౌలభ్యాలు ఉన్నాయని స్పష్టం చేశారు. "గత ప్రభుత్వం రాజకీయ కారణాలతో హుజురాబాద్ కంటే చిన్న ప్రాంతాలను కూడా జిల్లాలుగా మార్చింది, కానీ ఈ ప్రాంతాన్ని మాత్రం విస్మరించింది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**13 మండలాలతో కొత్త జిల్లా ఏర్పాటు :**

ఏర్పాటు హుజురాబాద్ కేంద్రంగా శంకరపట్నం, సైదాపూర్, జమ్మికుంట, ఇల్లంతకుంట, కమలాపూర్, ఎల్కతుర్తి, వేలేరు, భీమదేవరపల్లి, టేకుమట్ల, మొగుల్లపల్లి, చిట్యాల మండలాలను కలుపుతూ జిల్లాను ఏర్పాటు చేయాలన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం చల్లూరు, వావిలాల, ఉప్పల్ గ్రామాలను తక్షణమే కొత్త మండలాలుగా ప్రకటించాలన్నారు. జమ్మికుంట మరియు ఎల్కతుర్తి ప్రాంతాలను కొత్త రెవెన్యూ డివిజన్లుగా మార్చాలన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం.. ఈ ప్రాంతంలో 5 లక్షలకు పైగా జనాభా ఉందని, ప్రజల సౌకర్యార్థం జిల్లా అనివార్యమని పేర్కొన్నారు. ఈ దీక్షా కార్యక్రమంలో కళాకారులు రామ్ రాజేశ్వర్, భరత్ ఆలపించిన ఉద్యమ గీతాలు అటు సభికులను, ఇటు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా ఏర్పాటు వరకు విశ్రమించేది లేదని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, పొడిశెట్టి వెంకటరాజం, బండ శ్రీనివాస్, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, తాటిపల్లి రాజన్న రవీందర్ రావు, ప్రభాకర్ రావు, జగన్నాథం, సాదుల రవీందర్ బాబు, మాడుగుల ఓదేలు, పంజాల రవీందర్ గౌడ్, మోటం రామ్ కుమార్, సందెల వెంకన్న, ఖాలీద్, బండ అశోక్,ధనవర్ష రాజు,శిరీష, హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంతో చారిత్రక ఆధారాలు ధ్వంసం..!



**పాలేరు జనవరి 17( నినాదం):** నేలకొండపల్లి బౌద్ధ స్తూపం వద్ద పురావస్తు శాఖ వారు తవ్వకాలు, నిర్వహిస్తున్నారు.భూగర్భంలో ఉన్న విలువైన బౌద్ధ కళాఖండాలను,పురాతన కట్టడాలను కూడా వెలికితీస్తున్నారు.కానీ కాంట్రాక్టర్లు పురావస్తు శాఖ తవ్వకాలకు వాడాల్సిన టూల్స్ వాడకుండా యంత్రాలు,పోక్లేన్ ట్రాక్టర్లు ఉపయోగించడంతో అవి ధ్వంసం అవుతున్నాయి. వెంటనే అధికారులు చొరవ తీసుకొని విలువైన చారిత్రక ఆధారాలను కాపాడడాని గ్రామస్థులు కోరుతున్నారు.

## దేశవ్యాప్తంగా కామన్ స్కూల్ విధానం అమలు చేయాలి

- వరంగల్ డిటిఎఫ్ డిమాండ్



**నల్లబెల్లి, జనవరి 17 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం భారతదేశంలో ప్రైవేటీకరణ–సరళీకరణ–ప్రపంచీకరణ విధానాల కారణంగా ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని వరంగల్ జిల్లా డిటిఎఫ్ ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ రెడ్డి అన్నారు. సామాన్య ప్రజలు తమ ఆదాయంలో సుమారు 80 శాతం విద్య, వైద్య ఖర్చులకే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగులు, కార్మికులు, రాజకీయ నాయకుల పిల్లలతో పాటు క్లర్క్ నుండి కార్యదర్శి వరకు, వార్డు మెంబర్ నుండి ప్రధానమంత్రి వరకు అందరికీ ఒకే రకమైన కామన్ స్కూల్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం అమలులో ఉన్న కార్పొరేట్ స్కూల్స్, ఇంటర్నేషనల్ స్కూల్స్, వివిధ కులాల హాస్టల్స్, సోషల్ వెల్ఫేర్ గురుకులాలు, కస్తూర్బా పాఠశాలలు, మోడల్ స్కూల్స్ వంటి భిన్న విద్యా విధానాలు సమాజాన్ని కుల, మత పరంగా విభజిస్తున్నాయని విమర్శించారు. ఈ విధమైన విద్యా వ్యవస్థకు తక్షణమే ఉద్వాసన పలకాలని కోరారు. దేశవ్యాప్తంగా ఒకే విధమైన విద్యా విధానం, ఒకే రకమైన పాఠశాలలు ఉండాలని, విద్య పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే అమలుకావాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుల గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి పూజారి రవి, యాకూబ్ రెడ్డి, ఫ్రాన్సిస్, సునీత, కిషన్, మనోహర్ స్వామి, రమేష్, అరుణాదేవి, సుధారాణి, వాల్యా రమేష్, శ్రీనివాస్, కైలాసం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొమురం భీమ్ జిల్లా ప్రధానోపాధ్యాయుల గెజిటెడ్ సంఘం అధ్యక్షునికి ఘన సన్మానం



**కాగజ్ నగర్ జనవరి 17(నినాదం):** ఇటీవల కొమురం భీమ్ జిల్లా ప్రధానోపాధ్యాయుల గెజిటెడ్ సంఘం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆరెగూడ జెడ్పిఎస్ఎస్ హెడ్ మాస్టర్ పరస చంద్రశేఖర్ ని శనివారం కాగజ్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు స్థానిక డివిజనల్ విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని పలువురు విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొని ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల గెజిటెడ్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ప్రధానోపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు మరింత కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ పెంచికల్పేట్. దహేగాం మండల విద్యాధికారులు ప్రభాకర్, రమేష్, శ్రీనివాస్, డిసిఇబి. కార్యదర్శి హనుమంతు, ఏటీవో పంకజ్ పౌల్, వివిధ పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హెడ్ మాస్టర్లు పాల్గొన్నారు.

## పరామర్శ..

**ధర్మారం జనవరి 17 (నినాదం) :** జూలపల్లి మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నెర్వట్ల రామస్వామికి గుండెకు బైపాస్ సర్జరీ చేసుకొని ఇటీవల స్వగృహానికి వచ్చిన సందర్భంగా ఆయనను జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు బొల్లి



స్వామి, మరియు అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చొప్పదండి మల్లేశం అంబేద్కర్ సంఘం కొత్తూరు గ్రామ శాఖ అధ్యక్షులు నేర్వట్ల రాజయ్య మరియు తదితరులు ఆయనను ఈరోజు పరామర్శించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### సర్పంచ్ మాద్రాజు వెంకన్న



**నర్సంపేట జనవరి17 (నినాదం):** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ధర్మరావుపేట గ్రామ సర్పంచ్ మాద్రాజు వెంకన్న అన్నారు. ఖానాపురం మండలం ధర్మ రావు పేట గ్రామంలో హైస్కూల్ నందు సీఎం కప్ గ్రామపంచాయతీ లెవల్ ఆటల పోటీలను గ్రామ సర్పంచ్ మాద్రాజు వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ ఆటల పోటీలు 17నుండి ఈనెల 22 వరకు నిర్వహించడంజరుగుతుందన్నారు. చదువుతో పాటు చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునన్నారు.ఆటల్లో గెలుపోటలములు పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ ఎం, పంచాయతీ కార్యదర్శి ఎన్ . అనిత పలువురు ఉపాధ్యాయులు , విద్యార్థులు ,గ్రామస్థులు పాల్గోన్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
18 జనవరి 2026


# ఉపముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

## సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి జనవరి 17 ( నినాదం)**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈనెల 20 వ తేదీన ధర్మపురి లో పర్యటిస్తారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శనివారం పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుత ఈ నెల 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధర్మపురి మండలానికి రానున్నారని పర్యటనలో భాగంగా పలు చోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపనతో పాటు పలు ప్రారంభోత్సవాలు చేయనున్నారని తెలిపారు. ధర్మపురి ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసారని మంత్రి తెలిపారు రూ.200 కోట్లతో యంగ్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం, గోదావరి నది కలుషితం కాకుండా 17 కోట్ల రూపాయలతో సివరేజ్ ప్లాంట్ ఏర్పాటు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. TFID ద్వారా రూ.15 కోట్ల ద్వారా ధర్మపురి పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్ల మార్పు, కొత్త స్తంభాల ఏర్పాట్లకు రూ.4 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ధర్మపురి పట్టణంలోని అన్ని కుల సంఘ భవనాల నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని మంత్రి పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మపురి నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పత్తిపాకలో ప్రజాబాట

**ధర్మారం జనవరి 17 (నినాదం)**

మండలంలోని పత్తిపాక గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు సమస్యలపై ప్రజాబాట కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు .గ్రామంలో అదనపు స్తంభాలు36,అవసరం ఉన్న చోట డామేజ్ కొత్తగా స్తంభాలు13, స్థలాన్ని గుర్తించి త్వరలో ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి, విద్యుత్ అధికారుల సహాయంతో పరిష్కారం చేస్తామని సర్పంచి మందాల శ్రావణి హరీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి విజయ్ గోపాల్ సింగ్ ఇంచార్జి ఏఈ ప్రణయ్ కుమార్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ గణపతి లైన్మెన్ పవన్ కుమార్ అసిస్టెంట్ లైన్మెన్ అజయ్ ఎలక్ట్రీషన్ ఆంజనేయులు పత్తిపాక గ్రామ ఉపసర్పంచ్ మల్లేశం పాలకవర్గ సభ్యులు రైతులు పాల్గొన్నారు.



## షటిల్ క్రీడలతో యువతకు సానుకూల దిశ

**నల్లబెల్లిలో మండల స్థాయి డబుల్స్ టోర్నమెంట్**
**బహుమతుల ప్రధానోత్సవంలో పాల్గొన్న**
**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డా. బానోతు సారంగపాణి**

**నల్లబెల్లి, జనవరి 17 (నినాదం):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గ్రామీణ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న షటిల్ (డబుల్స్) పోటీలు యువతను సన్మార్గంలో నడిపించడంతో పాటు గ్రామాల మధ్య స్నేహపూరిత వాతావరణాన్ని పెంపొందిస్తున్నాయని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నల్లబెల్లి గ్రామంలో నల్లబెల్లి–దుగ్గొండి మండల స్థాయి షటిల్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్ ఆధ్వర్యంలో పీవీ సింధు బ్యాడ్మింటన్ క్లబ్ నిర్వహించింది. ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి డా. భాను సారంగపాణి అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు భావన, ఓర్పు వంటి విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా వేదికలు, టోర్నమెంట్‌లు పెరగడం వల్ల దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని అన్నారు. భవిష్యత్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు గ్రామాల నుంచే రావాలంటే ఇలాంటి పోటీలు నిరంతరం కొనసాగాలని సూచించారు.ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిని,పండగ తరుణ్ – కొత్త గట్టు గణేష్ జంట సాధించగా,రెండవ బహుమతిని,సామల రాజు – పులి ఉదయ్ జంట సాధించారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం యాదవ్, మాజీ సొసైటీ డైరెక్టర్ సట్ల శ్రీనివాస్ గౌడ్, యూత్ నాయకులు చింతకింది కుమారస్వామి, బత్తిని మల్లయ్య, పీవీ సింధు బ్యాడ్మింటన్ క్లబ్ అధ్యక్షుడు బోడిగే వంశీ, బొమ్మకంటి అనిల్‌తో పాటు గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్సారెస్పీ భూముల పరిరక్షణలో వివక్ష తగదు

**కెనాల్ హద్దుల నిర్ణయంలో అధికారుల**
**ఏకపక్ష తీరు డా. బానోతు సారంగపాణి**

**నల్లబెల్లి, జనవరి 17 (నినాదం):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ఎస్సారెస్పీ డిబిఎం–38 కెనాల్ భూముల పరిరక్షణ విషయంలో ఇరిగేషన్ అధికారులు ఏకపక్షంగావ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డా. బానోతు సారంగపాణి విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గీసుకొండ నుంచి భూపాలపల్లి జిల్లా వరకు విస్తరించి ఉన్న కెనాల్‌కు సంబంధించి, అధికారులు కేవలం నల్లబెల్లి గ్రామానికే పరిమితమై హద్దులు నిర్ణయించడం అన్యాయమని అన్నారు. కెనాల్ ప్రారంభం నుంచి చివరి వరకు రైట్–లెఫ్ట్ హద్దులను శాస్త్రీయంగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.పట్టా భూములు కలిగిన రైతులను, ఇళ్లలో నివసిస్తున్న సామాన్యులను నోటీసులతో భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామమైన నల్లబెల్లినే లక్ష్యంగా చేసుకుని చర్యలు చేపట్టడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. కాలువ భూముల పరిరక్షణకు బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంటుందని, అయితే పట్టాదారుల నుంచి భూములు కొనుగోలు చేసిన బాధితులకు పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అధికారులు ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోకపోతే బాధితుల పక్షాన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీటీసీ జన్ను జయరావు, మాజీ సర్పంచ్ గుండాల కుమార స్వామి, సర్పంచులు నాగెళ్ళి జ్యోతి ప్రకాష్, పులి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, వార్డు సభ్యులు పరికి కోర్నేలు, కనకం నవీన్, నాగెళ్ళి అనిల్, పిట్టల ప్రవీణ్, బూస లక్ష్మణమూర్తి, మైలగని కుమార స్వామి, డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ నాగెళ్ళి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంతో వెళ్తున్న లారీ పట్టివేత

**మహాదేవపూర్ జనవరి 17, (నినాదం)**

అతివేగంతో అజాగ్రత్తగా వెళుతున్న లారీని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలం మర్రిబాయ్ తండా కు చెందిన డ్రైవర్ మెగావత్ రాంచరణ్ లారీని భద్రత నియమాలు పాటించకుండా, అజాగ్రత్తగా,అతివేగంతో నడిపించడంతో అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.



## సీపీఐ శతాబ్ది సభను జయప్రదం చేయాలి

**కమటం వెంకటేశ్వరరావు**

**అశ్వాపురం, (నినాదం):**

భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం పట్టణంలోని ఎస్సార్ అండ్ బి.జీ.ఎన్.ఆర్ కాలేజీ మైదానంలో ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి కార్మిక, రైతు, పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీగా భారత కమ్యూనిస్టు పార్టీకి విశిష్టమైన చరిత్ర ఉందన్నారు. ఆ చారిత్రక ప్రస్థానానికి గుర్తుగా నిర్వహిస్తున్న శతాబ్ది సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలల నుంచి కమ్యూనిస్టు కార్యకర్తలు, అభిమానులు, అభ్యుదయవాదులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ సభ ప్రజా సమస్యలపై పోరాటాలకు మరింత ఊపునిచ్చే వేదికగా నిలుస్తుందని పేర్కొంటూ, పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసి ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కమటం వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.



## 2027 జనాభా లెక్కల్లో ఎస్టీకి ప్రత్యేక కాలం ఏర్పాటు చేయాలి

**డీఆర్వోకు తెలంగాణ గిరిజన సంఘం వినతి**

**మహేశ్వరం, జనవరి 17 ( నినాదం)**

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజనుల జనాభా లెక్కింపులో (షెడ్యూల్డ్ తెగ–ఎస్టీ) ప్రత్యేక కాలం గుర్తించాలంటూ తెలంగాణ గిరిజన సంఘం నాయకులు హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) వెంకటాచారి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మనాయక్ మాట్లాడుతూ, రాబోయే 2027 జనాభా లెక్కల్లో గిరిజనుల కోసం ప్రత్యేక కాలం కేటాయించడం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. తెలంగాణలోని 33 గిరిజన తెగలకు చెందిన సుమారు 3.28 మిలియన్ల మంది గోదావరి, కృష్ణా బేసిన్ ప్రాంతాలతో పాటు 1180 షెడ్యూల్ గ్రామాలు మరియు మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్నారని తెలిపారు. కోయ, గొండి, లంబాడి, ఎరుకల తదితర గిరిజన తెగలకు చెందిన ప్రజలు తమకు ప్రత్యేకమైన లిపిలేని మాతృభాషలు, స్వంత సాంస్కృతిక–సామాజిక ఆచారాలు కలిగి ఉన్నారని చెప్పారు. గిరిజనులు అడవులు, కొండకోనలు, నదులు, చెట్లు, జంతువులను ఆరాధించే ప్రకృతి ఆధారిత విశ్వాసాలను అనుసరిస్తారని, వారికి ఆలయాలు, విగ్రహాలు, గుడులు–గోపురాలు లేవని వివరించారు. వారు హిందువులు లేదా ముస్లింలు కాకుండా తమకంటూ ప్రత్యేక సామాజిక గుర్తింపుతో జీవిస్తున్నారని తెలిపారు. అయితే ఇప్పటివరకు జనాభా లెక్కల్లో గిరిజనులను ఇతర మత కాలమ్స్‌లో నమోదు చేయడం వల్ల వారి వాస్తవ గిరిజన గుర్తింపు స్పష్టంగా ప్రతిబింబించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే 'గిరిజన విశ్వాసం/ప్రకృతి ఆరాధన/షెడ్యూల్డ్ తెగ' అనే ప్రత్యేక కాలాన్ని జనాభా లెక్కల్లో ఏర్పాటు చేయాలని, ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ఎన్నికల సంఘానికి సిఫార్సు చేయాలని డీఆర్వోను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. రఘు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం. బాలు నాయక్, పిట్టల లింగన్న తదితర గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి శాఖ మౌనానికి అర్థం ఏమిటి..?

**కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమా... ! అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?**
**నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టాలి :**
**సిపిఎం జిల్లా నాయకులుగద్దల శ్రీనివాసరావు డిమాండ్**

**అశ్వాపురం, జనవరి 17 (నినాదం)**



అశ్వాపురం మండల కేంద్రంలో నాలుగు కోట్ల రూపాయలతో చేపట్టిన సైడ్ డ్రైనేజీ,సెంటర్ లైటింగ్,రోడ్డు విస్తరణ పనుల్లో పూర్తిగా నియమ నిబంధనలను పాటించకుండా,నిర్లక్ష్యపూరితమగా,అధికారుల పర్యవేక్షణ కరువై గుత్తేదారు తన ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు అన్నారు.శనివారం అశ్వాపురంలో డ్రైనేజీ నిర్మాణాన్ని పరిశీలించిన అనంతరం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణంలో నియమ నిబంధనలను విస్మరించారని,ఇప్పుడు నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రహదారి కంటే డ్రైనేజీ లెవల్ ఎత్తు ఎక్కువగా ఉందని,వర్షాకాలంలో రోడ్డు మీద నీళ్లు డ్రైనేజీ లోకి వెళ్ళటం ఏమోకానీ డ్రైనేజీ నీళ్లు మాత్రం రోడ్డుమీదకు మాత్రం ఖచ్చితంగా వచ్చి నిలుస్తాయన్నారు.సగటు మానవుడికి కూడా అర్థమయ్యే ఈ లెవెల్ మరి అధికారులకు,నిర్మిస్తున్న గుత్తేదారుకు ఎందుకు అర్థం కావట్లేదని,ఒకవేళ ఏదో పనిని దులుపుకుపోయే పని చేసి పనిని పూర్తి చేద్దాం అని వారనుకుంటే రేపు రోడ్డుపై నీళ్లు నిలిచి రోడ్లు ధ్వంసమై కోట్ల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరు లాగా అవుతుందని,ఈ ప్రజా ధనం దుర్వినియోగమైతే దానికి కారణం ఎవరని ఆయన దుయ్యబట్టారు.ఈ నాణ్యత లేని,నిబంధనలకు లేని నిర్మాణాలపై పత్రికలలో, సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నా కనీసం అధికారులు తనిఖీ లు నిర్వహించకుండా,ఈ నిర్మాణాలను పరిశీలించకుండా ఏమి చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ విషయంపై వ్యాపారస్తుల్లో,గ్రామ ప్రజల్లో అనుమానాలు రేకెత్తాయని ఈ రోజు వాస్తవం కూడా అలాగే ఉందని,అనుమానాలను నివృత్తి చేయాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని,నిబంధనలకు లేని నిర్మాణాన్ని ఆపాలని,ఖచ్చితంగా డ్రైనేజీ లెవల్ కు రోడ్డు ను ఎత్తుకు లేపి నిర్మించాలని,కాదు కూడదు మేము ఇలాగే చేస్తాం అంటే ప్రజలతో,ప్రజాసంఘాలతో, కలిసొచ్చే పార్టీ లతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం అయ్యే ఈ రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకుంటామని,అధికారులు ఇప్పటికైనా సంబంధిత నిర్మాణాలపై సమీక్ష జరిపి చర్యలు తీసుకోవాలని,ఈ నిర్మాణాలపై విజిలెన్స్ కమిటీ లతో ఉన్నత అధికారులు తనిఖీ లు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పూర్వ విద్యార్థినికి ఆర్థిక సహాయం

**గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్**

**మహబూబాబాద్ జనవరి 17 (నినాదం):**

శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్, అనంతారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థినీ కళ్యాణి కడు పేదరికంలో ఇబ్బంది పడుతుండగా కిషన్ నాయక్ తెలుసు కొని ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందచేశారు. అనంతారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్య నేర్పించిన ప్రధానోపాధ్యాయలు గూగులోతు కిషన్ నాయక్ ఆర్థిక సాయం చేశారు.

## నల్లబెల్లి గ్రామ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా ఐక్యత అవసరం

**కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బత్తిని మహేష్ పిలుపు**

**నల్లబెల్లి, జనవరి 17 (నినాదం):**



వరంగల్ జిల్లా నల్లబెల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలంటే గ్రామ ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా పనిచేయాలని నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ పిలుపునిచ్చారు. గ్రామ సంక్షేమమే లక్ష్యంగా సమిష్టి కృషి సాగాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సార్ ఎస్పి, భూముల ఆక్రమణ సమస్య గ్రామంలో తీవ్రంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్పందించి, అక్రమ కబ్జాలకు అడ్డుకట్ట వేయడానికి చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వ భూములు పరిరక్షించబడితేనే భవిష్యత్ తరాలకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.నల్లబెల్లి గ్రామం మాజీ ఎమ్మెల్యే సొంత గ్రామం కావడంతో, గ్రామ అభివృద్ధి పనుల్లో ఆయన సహకారం మరింత అవసరమని బత్తిని మహేష్ అన్నారు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, విద్య, వైద్యం, రైతు సంక్షేమం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు. గ్రామ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల విషయంలో పార్టీలు, వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి ప్రజాహితమే ప్రథమ లక్ష్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు కలిసి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.నల్లబెల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, గ్రామ ప్రయోజనాల కోసం సమిష్టి పోరాటం కొనసాగుతుందని,వెల్లడించారు.

## మచ్చ వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తి ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**సిపిఎం మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపు**

**ముదిగొండ జనవరి 17( నినాదం)**





77 సంవత్సరాల క్రితం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అసువులు బాసిన విప్లవ కెరటాలు, అమరజీవులు మచ్చ వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తి ఆశయాల సాధనలో కమ్యూనిస్టు కార్యకర్తలు, వామపక్ష అభిమానులు ఐక్యంగా పోరాటం చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో మచ్చ వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తుల వర్థంతి వేడుకలను పార్టీ పట్టణ, మండల కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాటి సీనియర్ నాయకులు కోడూరి వెంకటాచారి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నైజాం పాలనలో వెట్టి చాకిరి నిర్మూలన, దున్నేవాడికే భూమి కావాలని డిమాండ్ చేస్తూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరు కొనసాగిందన్నారు. ఈ పోరాటంలో నాలుగు వేలమందికి పైగా తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించి నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. నైజాం పాలనలో ప్రజలు ఎన్నో కష్టనష్టాలకోర్చి సంపాదించిన సొమ్ములో 50 శాతం పటేల్ పట్వారిలు అడ్డగోలుగా దోచుకు తిన్నారని విమర్శించారు. నేడు పాలక ప్రభుత్వాలు అభివృద్ధి మాటున ప్రజల ఆదాయంలో 80 నుండి 100 శాతం సొమ్మును పన్నుల రూపంలో అప్పనంగా దోచుకు తింటున్నారని విమర్శించారు. కోట్లాది రూపాయల విలువచేసే ప్రకృతి వనరులు, సహజ సంపదను పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు కారు చౌకగా కట్టబెడుతున్నదని మండిపడ్డారు. సైకిలే లేని కాలం నుండి మోటారు సైకిళ్ళు, కార్లు నడిపించుకునే స్తోమత కలిగిన కార్మికులు ప్రజల సొమ్మును ప్రభుత్వాలు పన్నుల పేరుతో లూటీ చేస్తున్నాయని విమర్శించారు. కష్టించి సంపాదించుకున్న పేదల సొమ్మును ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడంతో సమాజంలో ఆర్థిక అంతరాలు మరింత పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ విధానాలను తిప్పి కొట్టడంతో పాటు ఆర్థిక అంతరాలు లేని సమ సమాజ నిర్మాణం కోసం ఉద్యమించడమే మచ్చ వీరయ్య వెలగపూడి కృష్ణమూర్తిలకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ సీనియర్ నాయకులు కోడూరు వెంకటాచారి, రావెళ్ల సుదర్శన్ రావు, కొత్తూరు వెంకటాచారి, కోడూరు రామకృష్ణ, తెల్లమేకల శేషుబాబు, కూచిపూడి శ్రీదేవి, కాల్వ కోటేశ్వరరావు, మంకెనపల్లి నరసింహారావు, సామల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

ఆదివారం
18 జనవరి 2026

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం




## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**సైబర్ క్రైమ్ పట్ల జాగ్రత్త వహించాలి: సిఎఫ్ఎల్ అధికారి మిల్కూర్ యమున**

**బుగ్గారం జనవరి 17 నినాదం:**

బుగ్గారం మండలం గోపూలపూర్ గ్రామంలో UBI VIDS సంస్థ సహకారంతో బుగ్గారం మండలం సి ఎఫ్ ఎల్ మిల్కురి యమునా VLFLC ఆధ్వర్యంలో శనివారం నాడు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొదుపు యొక్క ఆవశ్యకత బ్యాంకు ఖాతాల రకాలు డిపాజిట్స్ ఆదాయం ఖర్చులు బడ్జెట్ కేటాయింపు ప్రధానమంత్రి జన్ ధన్ యోజన సేవింగ్ స్కీములు పి ఎం ఎస్ బి వై అలాగే అటల్ పెన్షన్ యోజన సుకన్య సమృద్ధి యోజన ఆర్బిఐ డిఫాండ్ క్లీన్ చేయని డిపాజిట్ ఖాతాల గురించి క్లుప్తంగా తెలిపారు.మరియు అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ మెసేజ్లకు లింకులు ఎవరు స్పందించవద్దని వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని సైబర్ క్రైమ్ పట్ల మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఒకవేళ అపరిచిత వ్యక్తుల వల్ల డబ్బులు కోల్పోయినట్లయితే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని కోరారు. తదనంతరం ఇన్సూరెన్స్ ల గురించి మాట్లాడుతూ సహజ మరణం ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీకి భారత ప్రభుత్వం నమోదు చేయించుకోబడిన బ్యాంకు ఖాతాలో 2 లక్షల రూపాయలు జమ చే చేయడం జరుగుతుందని అలాగే అవయవం కోల్పోయిన సందర్భం ఉన్నట్లయితే లక్ష రూపాయల ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బుగ్గారం సీఎఫ్ఎల్ ఆఫీసర్ కృష్ణ ,రాజ్ కుమార్ ,టిజిబి బీసీ వసంత,సర్పంచ్ తిరుపతి ,ఉపసర్పంచ్ సురేందర్ వార్డు సభ్యులు గ్రామస్తులు యువత పాల్గొన్నారు.




## లాటరీ పద్ధతి ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, జనవరి -17(నినాదం)**

లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పొరేషన్ కు మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చొప్పదండి హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో, కరీంనగర్ కార్పొరేషన్ లో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపోల్ దేశాయ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు యం వినుత శ్రీ ఎంపిక

**కల్వకుర్తి, జనవరి 17 (నినాదం):**



కల్వకుర్తి పట్టణానికి చెందిన యం వి వినుత శ్రీ జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైంది. కల్వకుర్తి పట్టణంలోని రాష్ట్ర క్రీడ ప్రాధికారిత సంస్థ ఆధ్వర్యంలో కల్వకుర్తి మినీ స్టేడియంలో డి ఎస్ ఏ ఉచిత ఫుట్ బాల్ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొందుతున్న వినత శ్రీ,, ఈనెల 22 వ తేదీ నుంచి 26 వ తేదీ వరకు మణిపూర్ రాష్ట్రంలోని ఇంఫాల్ జిల్లాలో జరిగే జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలో పాల్గొంటారని, జిల్లా యువజన అధికారి సీతారాం శనివారం తెలిపారు. ఫుట్ బాల్ కోచ్ గా వెంకట్ రాములు వ్యవహరిస్తున్నారు. జాతీయస్థాయి ఫుట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికైన వినుత శ్రీ ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అభినందించారు.

## సీఎం కప్ పోటీల అవగాహన

# టార్చ్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే





**గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి..**

**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్య నాయకులతో సమీక్షా..**

**అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే వ్యూహం...**

**దమ్మపేట, జనవరి 17(నినాదం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల సందర్భంగా క్రీడాకారుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన టార్చ్ ర్యాలీ కార్యక్రమాన్ని శనివారం స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ క్రమంలో ముందుగా గండుగులపల్లి గ్రామంలో ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో సర్పంచ్ మెచ్చు ఈదప్ప విద్యార్థినీ విద్యార్థులతో కలిసి టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. అలాగే దమ్మపేట ప్రధాన సెంటర్ లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అశ్వారావుపేట మండలం తిరుమలకుంట మామిళ్లవారిగూడెం గ్రామ పంచాయతీల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతను శారీరకంగా మానసికంగా బలంగా తీర్చిదిద్దుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలు యువకులు క్రీడలవైపు ఆసక్తి చూపించి రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. సీఎం కప్ లాంటి పోటీలు గ్రామీణ ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఈ అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ దిశలోనే త్వరలో నిర్వహించనున్న మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ రిజర్వేషన్లు ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ ఎన్నికల విధివిధానాలు రిజర్వేషన్ విధానం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు.

## అడ్రస్ దొరికింది.. అనురాగం కోసం ఎదురుచూపు

**కోల్ కత్త పునరావస కేంద్రంలో కాగజ్ నగర్ మహిళ**

**కాగజ్‌నగర్ జనవరి 17(నినాదం)**



కలకత్తాలోని ఒక మానసిక వికలాంగుల సంరక్షణ కేంద్రంలో గత కొన్ని నెలలుగా ఆశ్రయం పొందుతున్న ఒక మహిళ వివరాలు ఎట్టకేలకు వెలుగులోకి వచ్చాయి అనిత అనే పేరు గల ఈ మహిళ కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. కొన్ని నెలల క్రితం కలకత్తా వీధుల్లో ఒంటరిగా తిరుగుతున్న అనితను స్థానిక అధికారులు గుర్తించి అక్కడి మానసిక వికలాంగుల సంరక్షణ కేంద్రానికి తరలించారు.అప్పట్లో ఆమె మానసిక స్థితి సరిగా లేకపోవడంతో తన వివరాలను వెల్లడించలేకపోయింది. అయితే కేంద్ర సిబ్బంది అందించిన మెరుగైన చికిత్సతో ప్రస్తుతం ఆమె కోలుకుంది మాట్లాడగలిగే స్థితికి రావడంతో తాను కాగజ్‌నగర్ ప్రాంతానికి చెందిన దానిని అని ఆమె తెలిపినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు.వెంటనే స్పందించిన కలకత్తా అధికారులు కాగజ్‌నగర్ పోలీసులకు సమాచారం అందించారు అనిత ప్రస్తుతం క్షేమంగా ఉందని ఆమెను తమ వారు గుర్తుపట్టి స్వస్థలానికి తీసుకెళ్లాలని కోరుతున్నారుఅనిత అనే మహిళకు సంబంధించిన బంధువులు, స్నేహితులు లేదా ఆమెను గుర్తుపట్టే వారు ఎవరైనా ఉంటే వెంటనే కాగజ్‌నగర్ పోలీసులను సంప్రదించండి సంప్రదించాల్సిన నంబర్లు:
కాగజ్‌నగర్ టౌన్ సీఐ : 87126 70507
సెల్ నంబర్ : 9674653965



## కార్మిక వ్యతిరేక చట్టాల రద్దుకు దేశవ్యాప్త ఉద్యమం

**జనవరి 19న జిల్లా కేంద్రాల్లో భారీ నిరసనలు**

**సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూ పిలుపు**

**నల్లబెల్లి, జనవరి 17 (నినాదం):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాలని సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూ సంఘాలు పిలుపునిచ్చాయి. నూతనంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌తో కార్మికుల హక్కులు కాలరాస్తున్నారని, వీఆర్ రాంజీ చట్టం, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లులు రైతులు, ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఉద్యమంలో భాగంగా జనవరి 7 వరకు గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం జనవరి 8 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా జీపు జాత కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో చైతన్యం తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ఉద్యమంలో కీలక భాగంగా జనవరి 19న కార్మిక పరిషత్ – ఐక్యత దినోత్సవాన్నిపురస్కరించుకొని జిల్లా కేంద్రాల్లో భారీ నిరసన ప్రదర్శనలు, బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.దీనిలో భాగంగా నల్లబెల్లి బస్టాండ్‌లో జీపు జాత కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నాయకులు, సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూ ప్రతినిధులతో పాటు సీపీఐ, సీపీఎం కమ్యూనిస్టు పార్టీల నాయకులు పాల్గొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తూ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కులను హరిస్తోందని విమర్శించారు.లేబర్ కోడ్స్ ద్వారా ఉద్యోగ భద్రతను దెబ్బతీయడం, పని గంటలను పెంచడం, సంఘాలహక్కులను పరిమితం చేయడం జరుగుతోందని తెలిపారు. విద్యుత్ సవరణ బిల్లుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లి సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపించారు. జాతీయ విత్తన చట్టం రైతుల స్వాతంత్ర్యాన్ని హరించి కార్పొరేట్ కంపెనీల చేతుల్లో వ్యవసాయాన్ని బందీ చేయబోతుందని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ఈ ఉద్యమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు,ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. జనవరి 19న జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన ప్రదర్శనలు, బహిరంగ సభల్లో వేలాదిగా హాజరై కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు గట్టి సమాధానం ఇవ్వాలని కోరారు.

## కాంగ్రెస్ కు అధికారం ఇవ్వండి

# అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం

**అభివృద్ధికి రోల్ మోడల్ జగపతిరావు..**

**గత బిఆర్ఎస్ పాలకులు భ్రష్టు పట్టించారు..**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్, జనవరి 17(నినాదం)**

కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా పట్టం కట్టాలని తద్వారా కరీంనగర్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణాన్ని గత బిఆర్ఎస్ పాలకులు భ్రష్టు పట్టించారని అవినీతిలో గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించారని మండిపడ్డారు. కరీంనగర్ అభివృద్ధిలో మా తండ్రి జగపతిరావు రోల్ మోడల్ గా నిలిచారని పేర్కొన్నారు. కొత్తపెల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో శనివారం సాయంత్రం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వందలాదిమంది వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేకుర్తికు చెందిన టిఆర్ఎస్ నాయకుడు అస్తపురం మారుతి ఆధ్వర్యంలో 200 మంది నాయకులు కార్యకర్త కార్యకర్తలు రాజేంద్ర రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. వారందరికీ రాజేందర్ రావు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. దీంతోపాటు 12వ డివిజన్ కు చెందిన తెల్ల రమేష్ ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేంద్రావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకుల వల్ల కరీంనగర్ అన్ని రంగాల్లో భ్రష్టు పట్టిందని అవినీతిలో కేరాఫ్ అడ్రస్ గా కరీంనగర్ ను నిలిపారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలంతా పట్టం కట్టాలని అభివృద్ధి అంటే ఎలా ఉండాలో చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. మా తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతి రావు కరీంనగర్ అభివృద్ధి దిక్సూచి అని వాడవాడలో ఎక్కడికి వెళ్లినా జగపతిరావు చేసిన అభివృద్ధిని ప్రజలంతా గుర్తు చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గంలో జగపతిరావు కృషివల్లే ప్రతి అభివృద్ధి పని జరిగిందని రాజేంద్రరావు పేర్కొన్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 294 ఎమ్మెల్యేల్లో ఏ ఎమ్మెల్యే మా తండ్రి జగపతిరావు వలె అభివృద్ధి చేయలేదని అందుకు తనయుడుగా తాను ఆనంద పడుతున్నానని పేర్కొన్నారు. కరీంనగర్ లో బిజెపి బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ కు పాల్పడుతున్నాయని ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో ఇరు పార్టీలు లోపాయికారిగా ఒప్పందం చేసుకున్నాయని మండిపడ్డారు. ప్రజలంతా బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు గట్టి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని వార్డుల్లో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాజేందర్ రావ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో రోజు, రోజుకు కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఊపందుకు ఉన్నాయి. దీంతో వెలిచాల ప్రజాభవన్ కళకళలాడుతోంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

## విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**జిల్లా సెషన్ జడ్జ్ బృంగి శ్రీనివాసులు**

**చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కష్టపడి చదివితే బంగారు భవిష్యత్: డిటెక్టివ్ సిఐ ఉపేందర్**



**చేవెళ్ల జనవరి 17 (నినాదం):**

విద్యార్థులు విద్యార్థి దశ నుంచి తమ లక్ష్యాలను ఎంచుకొని, వాటిని నెరవేర్చుకునేందుకు కష్టపడి కృషి చేస్తే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జి బృంగి శ్రీనివాసులు,పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కేజీఆర్ ఫంక్షన్ హాల్లో శ్రీ చైతన్య జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జ్ బృంగి శ్రీనివాసులు, డిటెక్టివ్ సీఐ ఉపేందర్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి లక్ష్యాలనుంచుకొని వాటిని సాధించుకునేందుకు కృషి చేస్తే, ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. ఏకాగ్రతతో చదివితే ఏదైనా సాధించవచ్చు, ప్రతి విద్యార్థి సమాజంలో ప్రతి దానిపై అవగాహన కలిగి ఉండాలని,అన్నారు. (డిటెక్టివ్ సిఐ ఉపేందర్ మాట్లాడుతూ). విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా అలవాటు పడకుండా, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, లక్ష సాధన కోసం కృషి చేస్తే బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవచ్చు అని తల్లిదండ్రులు తన కొడుకు కూతురు, బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కలలు కంటారని, కన్నవారి కలలు సహకారం చేయాలంటే, కష్టపడి చదవాలని భవిష్యత్తులో ఉన్నతమైన ఉద్యోగాలు సాధించి కన్నవారికి ఊరి పేరు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. చైతన్య కళాశాల విద్యార్థులు చైతన్యం కలిగి ఉండాలి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి..ఎస్సైలు డి.శిరీష , బి శిరీష, ప్రిన్సిపాల్ శేఖర్, కరస్పాండెంట్ శ్రీకాంత్, డైరెక్టర్, మనోహర్ రెడ్డి, శ్రీ రామ రఘుపతి రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బల్దియాపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- **అవినీతి కవలలుగా ప్రజల కష్టాన్ని దోచుకున్న బీజేపీ బిఆర్ఎస్**
- **బిఆర్ఎస్ పాలకవర్గంలో అవినీతికి పాల్పడిన నేతలు మరో అవతారంలో బిజెపిలోకి వెళ్తున్నారు**
- **బిజెపి, బీఆర్ఎస్ అవినీతి చేసింది.. మేము అభివృద్ధి చేస్తాము ఒక్క అవకాశం ఇవ్వండి.**
- **డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**కరీంనగర్, జనవరి 17(నినాదం)**

డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు నేడు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ గారితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, త్వరలో జరుగనున్న మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి చైర్మన్, మేయర్ స్థానాలకు రిజర్వేషన్ స్థానాలను ప్రకటించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ఉన్న అన్ని మున్సిపాలి టీలలో 90శాతం పైగా మేం గెలుచుకోబోతున్నాము. గ్రామపంచాయతీ ఎన్నికలు తీసుకున్నట్టు ఉంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పార్టీ డైరెక్ట్ సింబల్ లేనప్పటికీ కూడా గ్రామాల్లో 70శాతానికి పైగా ప్రజల తీర్పు కాంగ్రెస్ పార్టీ వైపు ఉంది. జరుగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా 90 శాతానికి తగ్గకుండా మెజార్టీ మున్సిపాలిటీలు కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుంది. వాళ్ళిద్దరు కలిసిన బిజెపి బిఆర్ఎస్ పార్టీ ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకున్నా, పరోక్షంగా పొత్తు పెట్టుకున్నా రాష్ట్రంలో కాంగ్రెస్ ను దెబ్బతీయాలంటే ఆ రెండు పార్టీల మధ్య ఒక రహస్య ఒప్పందం ఉంది. గత ఎన్నికల్లో ఆ రెండు పార్టీల వారు 30 శాతానికి దాటలేదు ఈ ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్ పార్టీ ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఏ విధమైన పొత్తు పెట్టుకున్నప్పటికీ 10% శాతానికే పరిమితం అవుతారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం గురించి అందరికీ తెలుసు.రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా మహిళల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రతి పేదోడికి 200 యూనిట్ల లోపం ఉచిత కరెంటు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ చేయలేనటువంటి ఏ గ్రామంలో గాని ఏ ఒక్క పేదోడికి మా ప్రభుత్వము వచ్చిన సంవత్సర కాలంలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇచ్చి వాళ్ళ కడుపు నింపుతుంది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. తెలంగాణ ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు వాళ్ళకి ఎప్పుడు ఏం చేయాలో తెలుసు సరైన సందర్భం వచ్చినప్పుడు, కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ఎన్నికల్లో ఒక గ్లోబల్ ప్రచారంతో ఏదో జరగబోతుంది ఏదో చేయబోతున్నాము నకిలీ సర్వేలు, సోషల్ మీడియాలో అన్ని అబద్ధాలు ప్రచారం చేసినా కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చాలా స్పష్టమైన తీర్పు ఇచ్చినారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా 70 శాతానికి పైగా సీట్లు ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ వైపు మేమున్నాము అంటూ, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుంది అని తెలంగాణ ప్రజలు ఒక కృతనిత్యంతో కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారు. ఈ ఒత్తిడిలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆ నలుగురు కుటుంబ సభ్యులు మరియు బిజెపి పార్టీలో కొందరు వాళ్ళ అధికార దాహంతో ఏదో జరగబోతుంది అని అపోహలు ఉన్నారు. వారు పూర్తిగా అపోహలకే పరిమితమవుతారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పూర్తి ఫ్రస్టేషన్లో ఉండి మనటివరకు మా తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నారు మాకు చాలా సంపద ఉంది అని విరవిగుతూ ఆగమాగంగా రోజుకో జిల్లా పర్యటన చేస్తూ ప్రజల్ని గందరగోళానికి గురిచేస్తున్నారు.బిఆర్ఎస్ నేతలు గందరగోళంలో ఉన్నారు తప్ప ప్రజలు చాలా స్పష్టంగా ఉన్నారు ఒక ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. సంతోషంగా లేనిది కేసీఆర్ కుటుంబ సభ్యులు మాత్రమే పది సంవత్సరాలు రాష్ట్రాన్ని ఈ రాష్ట్ర సంపాదనను వేల కోట్లు లక్షల కోట్ల దోపిడీ చేసి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఏ విధంగా దోచుకున్నారు ఏ విధంగా విలాస జీవితాన్ని అనుభవించారో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసు. అయినప్పటికీ వాళ్లు అ సంతోషంగా ఉన్నారు తెలంగాణ ప్రజలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పూర్తి సంతోషంగా ఉన్నారు.ముఖ్యంగా కరీంనగర్ నగరాన్ని తీసుకున్నట్లయితే పది సంవత్సరాలు ఇటు బి ఆర్ఎస్ అటు భారతీయ జనతా పార్టీ, కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది, అవినీతి కవలుగా ఉండి అభివృద్ధిని చేయకుండా నగర ప్రజల కష్టార్జితాన్ని దోచుకున్నారు ఇద్దరు కలిసి ఈ కరీంనగర్ నగరాన్ని ధ్వంసం చేసింద్రు అవినీతికి అడ్డగా మార్చినారు. ఏ పని చేస్తున్నాయి కరీంనగర్ కార్పొరేషన్ లో పర్సంటేజీ కల్చర్ తో అటు బిజెపి ఇటు బిఆర్ఎస్ నాయకులు ఏ విధంగా దోచుకున్నారో కరీంనగర్ ప్రజలందరికీ తెలుసు. కరీంనగర్ నగర ప్రజలకు ఒకే ఒక విజ్ఞప్తి చేస్తున్నాను, కాంగ్రెస్ పార్టీ పక్షాన ఇక్కడ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు, ఈ కరీంనగర్ పట్టనానికి చెందిన నాయకున్ని కరీంనగర్ ఎంపీగా గెలిపించి కేంద్రమంత్రి ని చేశారు. నగరాన్ని అభివృద్ధి చేయడానికి ఒక్క అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వండి ఎందుకంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంది, రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో మీరందరూ చూస్తున్నారు.మన కరీంనగర్ కూడా హైదరాబాదు లాగా అభివృద్ధి కావాలంటే నగర ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. అన్నారు. ఈ విలేకరుల సమావేశం లో వెలిచల రాజేందర్ రావు, వైద్యుల అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
18 జనవరి
2026


# జాతీయస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపిక

**కరీంనగర్ జనవరి 17(నినాదం) :** కరీంనగర్ పట్టణంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి అగ్ర వికాస్, జనవరి 7 నుండి 9వ తేదీ వరకు కామారెడ్డిలోని విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో అత్యంత ప్రతిభను కనబరిచి జాతీయ ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికయ్యాడని పాఠశాల డైరెక్టర్ కె. హనుమంత రావు తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రదర్శనను తెలంగాణ ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం, పాఠశాల విద్యా శాఖ, ఎస్.సి.ఇ.ఆర్.టి.సహకారంతో నిర్వహించింది. వికాస్ రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో తన "బహుళ ప్రయోజన సౌరశక్తి అధ్యయన డెస్కు ఆవిష్కరణను ప్రదర్శించాడు. ఈ రాష్ట్రస్థాయి ప్రదర్శనలో తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి మొత్తం 330 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ ప్రదర్శనలో పాల్గొనడానికి మొత్తం కరీంనగర్ జిల్లా నుండి ఎంపికైన ఏకైక విద్యార్థి వికాస్ కావడం, తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన 32 మంది విద్యార్థులలో



ఒకడిగా నిలవడం గమనార్హం. జాతీయస్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్ సెప్టెంబర్ 2026, న్యూఢిల్లీ లో జరగనుంది. రాష్ట్రస్థాయి ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల విద్యా కమిషనర్ మరియు డైరెక్టర్ అయిన ఐఏఎస్ అధికారి ఇ.నవీన్ నికోలస్, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డితో పాటు ఇతర ప్రముఖులు వికాస్‌ను మెరిట్ సర్టిఫికేట్ జ్ఞాపికతో సత్కరించారు. వికాస్ తన గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు మార్గదర్శకత్వంలో, విద్యార్థులు ఇతర నిపుణుల ప్రయోజనం కోసం ఒక వినూత్నమైన "బహుళ ప్రయోజన సౌరశక్తి డెస్కును రూపొందించాడు. ఈ రూపొందించిన ఉత్పత్తి యొక్క ముఖ్య లక్షణాలు సౌరశక్తితో పనిచేయడం, పర్యావరణ హితమైనది, బహుళ ప్రయోజనకారి, తక్కువ ధర, సులభంగా మోసుకెళ్లగలిగేది. ఈ రూపొందించిన సౌరశక్తి యంత్రాన్ని అనేక ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు. ఈ ఉత్పత్తిని విద్యా సంస్థలలో, కార్యాలయ గదులలో, నివాస గదులలో, హోమ్ ఆఫీసులలో, సమావేశ మందిరాలలో పోడియం వలె ప్రత్యేక అధ్యయన గదులలో ఉపయోగించవచ్చు. శ్రీ లలిత్ మోహన్ సాహు మార్గదర్శకత్వంలో పారమిత విద్యార్థులు జాతీయ ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొనడానికి వరుసగా నాలుగో సంవత్సరం ఎంపిక కావడం గర్వించదగ్గ విషయం.ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు, పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు , వి. యు. యం. ప్రసాద్, వినోద్ రావు , హనుమంతరావు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ రవీంద్ర పాత్రో జిల్లా కు కీర్తిని తెచ్చిన విద్యార్థి ని, గైడ్ టీచర్ ని అభినందించారు.

# రాష్ట్రస్థాయికి మడిపల్లి విద్యార్థిని ఎంపిక



**జమ్మికుంట జనవరి 17 (నినాదం) :** పెన్ పేపర్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో మడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని ఎండి ఆఫ్రిన్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యింది ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎల్టా పెన్ పేపర్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో ఆఫ్రిన్ జిల్లాస్థాయి ప్రథమ స్థానం సాధించింది. ఈనెల 25న అనురాగ్ యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి పోటీకి ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి భాగ్యమ్మ, మండల విద్యాధికారిని శ్రీమతి హేమలత, ఆంగ్ల ఉపాధ్యాయురాలు పద్మ తెలిపినారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఆఫ్రిన్ ను పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి సురేఖ, శ్రీమతి జ్యోతి ప్రభ, విద్యాసాగర్, రఘు, మల్లికార్జున్, శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.

# మాజీ ఎంపీపీ పాల్దే లక్ష్మీ సేవలు చిరస్మరణీయం




**నిర్మల్ ప్రతినిధి,(దిలావర్పూర్) జనవరి 17.(నినాదం) :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దిలావర్ పూర్ మండలం మాజీ ఎంపీపీ పాల్దే లక్ష్మి (47)మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఎనలేని కృషి చేసి మండల ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి. సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఈమె భర్త పాల్దే శ్రీనివాసును, ఆయన కుటుంబ సభ్యులను శనివారం ఆయన పరామర్శించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడంలో, అంకితభావంతో పని చేశారని లక్ష్మి సేవలను కొనియాడారు.చిన్నతనంలోనే ఆమె మరణం బాధాకరమని, కుటుంబానికి తీరని లోటని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ నవీన్ రెడ్డి, రాజారెడ్డి, ముత్యం,అభినవ్ ఉన్నారు.

## మున్సిపల్ వార్డుల మహిళ రిజర్వేషన్ల

# ఖరారు ప్రక్రియ పూర్తి చేశారు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి, జనవరి17 (నినాదం):** మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి, జిల్లాలోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల వార్డుల మహిళా రిజర్వేషన్లను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరారు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పాల్గొని, మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ, లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను ఎంపిక చేశారు. ముందుగా కలెక్టర్ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం సిపెక్ సర్వే జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేస్తున్నట్లు వివరించారు. ప్రక్రియను మొత్తం పకడ్బందీ వీడియోగ్రాఫ్ పర్యవేక్షణలో నిర్వహించామని వివరించారు. ఈ మహిళా రిజర్వేషన్ల ఖరారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలలో ప్రతిభ చాటిన కాకతీయ విద్యార్థులు

### విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేసిన సిఐ రామకృష్ణ గౌడ్

**జమ్మికుంట, జనవరి 17 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ ఈ టెక్నో స్కూల్లో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సిఐ రామకృష్ణ గౌడ్ బహుమతులు అందజేశారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని కాకతీయ ఈ టెక్నో స్కూల్లో సీఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పాఠశాలకు చెందిన శ్రీనిధి మొదటి బహుమతి పొందగా రెండవ బహుమతి ప్రియాంక సింగ్, మూడవ బహుమతి సంజన గెలుచుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు సీఐ రామకృష్ణ గౌడ్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతమైన ఆశయాలను



నెరవేర్చి తల్లిదండ్రుల కోరికలను నెరవేర్చాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో మున్సిపల్ జనరల్ స్థానాల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీ లకు కేటాయించాలి

### బిసి సంక్షేమసంఘం అధ్యక్షుల ఎంబడి చంద్రశేఖర్



**నిర్మల్ ప్రతినిధి, జనవరి17(నినాదం):** త్వరలోనే జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలో జనరల్ స్థానాల్లో వచ్చిన మున్సిపాలిటీల్లో అన్ని రాజకీయ పార్టీలు చైర్మన్ అభ్యర్థుగా బిసి కుటుంబల వారినే ప్రకటించాలని నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి. చంద్రశేఖర్ రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సగానికి పై జనాభా ఉన్న రిజర్వేషన్లు బాగంగా జనరల్ వచ్చిన మున్సిపాలిటీల్లో అన్నిరాజకీయ పార్టీలు చైర్మన్ అభ్యర్థుగా బిసి కుటుంబల వారినే ప్రకటించాలీ అన్నారు

# మున్సిపల్ పీఠంపై ఆశలు.. అడియాశలు

### ఎస్సీకి రిజర్వ్ కావడంతో పలువురి నిరాశ

**జమ్మికుంట జనవరి 17 (నినాదం) :** జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ పై ఆశలు పెట్టుకున్న పలువురికి ఎస్సీ జనరల్ కు కేటాయించడంతో నిరాశ చెందారు.జమ్మికుంట పట్టణంలోని మున్సిపాలిటీ చైర్మన్ పీఠంపై ఈసారి బిసి వర్గానికి చెందిన మహిళలతో పాటు పురుషులు పెద్ద మొత్తంలో ఆశలు పెట్టుకున్నారు. గత మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగిసినప్పటినుండి రాబోయే మున్సిపల్ చైర్మన్ పీఠం బీసీ కే దక్కుతుందని అప్పటినుండి ప్రణాళికలు విహారచనలు చేసిన పలువురికి శనివారం రోజున మున్సిపల్ చైర్మన్ పీఠం ఎస్సీ జనరల్ కు కేటాయిస్తున్నట్లు ప్రకటన వెలువడడంతో నిరాశ చెందారు. బీసీకి కేటాయిస్తే టిఆర్ఎస్ పార్టీ నుండి ఎవరికి ఆ పీఠం దక్కుతుందని ఎవరికి వారు సమీకరణాలు వేసుకోవడంతోపాటు స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలను కలిసి తమకు



ఆ స్థానం కేటాయించాలంటూ విజ్ఞప్తులు చేశారు. అదేవిధంగా అధికార కాంగ్రెస్ పార్టీ సైతం బీసీ వర్గానికి చెందిన పలువురు నాయకులు ప్రతినిత్యం మంత్రులు మరియు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిల వెంట తిరుగుతూ వారిని ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నంపై ఉండగా అనూహ్యంగా కేటాయించినట్లు తెలియడంతో ఆశలు అడియాశలు అయ్యాయి. ఈసారి కచ్చితంగా పీసీ వర్గానికి చెందిన వారికే చైర్మన్ పీఠం దక్కుతుందని జనరల్ అయితే పురుషులు పోటీలో ఉండేందుకు సన్నాహాలు సిద్ధం చేసుకోగా మహిళలైతే వారి సతీమణులను నిలబెట్టేందుకు ఎవరి ప్రణాళికలో వారు సిద్ధం చేసుకున్నారు. ఎస్సీ వర్గానికి చెందిన జనరల్ కేటగిరికి చైర్మన్ పీఠం దక్కుతుండడంతో ప్రస్తుతం జమ్మికుంట పట్టణంలో ఆ సామాజిక వర్గానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన వారు ఎవరున్నారనే ఆలోచనలు చేయడంతో పాటు ప్రధాన వీధుల వద్ద చర్చ కొనసాగుతుంది.

# రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించండి

### అహర్నిశలు అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

### బస్సు డిపో ఏర్పాటు పెద్దపల్లి చరిత్రలో ఒక మైలురాయి

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్, జనవరి 17 (నినాదం):** రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట వి జయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు సుగ్లాంపల్లి గ్రామం లో శనివారం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి, భూమి పూజ నిర్వహించిన అనంతరం లబ్ధిదారు లకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ, రుణమాఫీ, వడ్ల కటింగ్ లే కుండా కొనుగోలు, రైతు భరోసా, సన్న వడ్లకు బో నస్, రైతు బీమా వంటి ఎన్నో సంక్షేమ పథకాల ను ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న ఘనత కాం గ్రెస్ పార్టీ ప్రభుత్వాన్నిదని అన్నారు. ఒకటవ వార్డులో దాదాపు రూ.2 కోట్ల అభివృద్ధి పనులను చేపడు తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బ స్సు డిపో ఏర్పాటు సీఎం రేవంత్ రెడ్డి చొరువు వల్ల సాధ్యపడిందన్నారు. నియోజకవర్గ చరిత్రలో ఇది ఒక మైలురాయి అని ఆయన తెలిపారు. అ లాగే పత్తిపాక రిజర్వాయర్ ను కూడా సాధిస్తామ ని తెలిపారు. గతంలో 10 ఏళ్ల పాటు పరిపాలన వెలగబెట్టిన అప్పటి మాజీ ఎమ్మెల్యే అభివృద్ధి ప నుల పట్ల, అందులో సుల్తానాబాద్ ప్రాంతం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. అభివృ ద్ధి, సంక్షేమ పథకాలను గమనించి మున్సిపల్ ఎ న్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ తి ప్పరాజు రమేష్, హౌసింగ్ ఏఈ నవ్య, కాంగ్రెస్ శ్రే ణులుఈర్ల స్వరూప శేఖర్, పన్నాల రాములు, అ బ్బయ్య గౌడ్, గాజుల రాజమల్లు, బిరుదు కృష్ణ, శ్రీగిరి శ్రీనివాస్, గణేష్, దున్నపోతుల రాజయ్య, తొర్రికొండ ప్రభాకర్, అమీరిశెట్టి రాజలింగు, తిరు పతి, రాకేష్, శ్యాం సుందర్, మారం అంజయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ తో పాటు మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమంపై బీజేపీ బిఆర్ఎస్ చర్చకు సిద్ధమా?


### బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవినీతికి కేరాఫ్ అడ్రస్

### గంగుల,బండి కరీంనగర్ కు చేసింది తక్కువ ప్రచారం ఎక్కువ

### రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కనపడటం లేదా

### సవాల్ విసిరి.. ఘాటుగా విమర్శించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్, జనవరి 17(నినాదం) :** కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో బిజేపీ బీఆర్ఎస్ లు చేసిన అభివృద్ధి తక్కువ ప్రచార ఆర్భాటం ప్రజా ధనం దుర్వినియోగం ఎక్కువ అని, ఆ రెండు పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ లో బిజేపీ, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఆయన సవాల్ విసిరారు. ప్రజా కోర్టులో కరీంనగర్ కు ఎవరేం చేశారో చర్చించే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, మాజీ మంత్రి, స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు కరీంనగర్ కు పదేళ్లలో ఏం చేశారో చెప్పాలని సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు,సోషల్ మీడియాలో పబ్లిసిటీ, మీడియాలో బ్రేకింగుల కోసం సంచలన వ్యాఖ్యలు తప్ప ఏమీ చేతకావడం లేదని అన్నారు. కరీంనగర్ లో ఎంపీగా రెండు సార్లు గెలిచి కేంద్రమంత్రి గా ఉండి ఏం చేశారో చెప్పాలని అన్నారు. కేంద్రంలో బిజేపీ అధికారంలో ఉందని, అదనంగా కరీంనగర్ కు తెచ్చింది, ఇచ్చింది ఏంటో చెప్పాలని అన్నారు. మోదీ మెచ్చుకున్నంత మాత్రాన కరీంనగర్ కు ఏం తెచ్చారని ప్రశ్నించారు. కేంద్రం నుంచి ఒక్క ప్రాజెక్టు, యువత కోసం ఉపాధి కల్పించే విషయంలో బండి సంజయ్ విఫలం అయ్యారని అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులన్నీ నాసిరకంగా, పద్ధతి, ప్లాన్ లేకుండా చేశారని, ఐదు లక్షల జనాభాకు సరిపడా రోడ్లే లేవని, పెద్దరోడ్లను కుదించారని అన్నారు. పదేళ్లలో బిజేపీ, బీఆర్ఎస్ లు ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయలేదని అన్నారు.కరీంనగర్ సుందరీకరణ పేరుతో ఉన్నదానికంటే పెంచి జంక్షన్లకు కోట్ల రూపాలు ఖర్చు పెట్టి ప్రజాధనం దుర్వినియోగం చేశారని అన్నారు. మున్సిపల్ లో 20 కోట్ల సాధారణ నిధులు, సుడా ద్వారా 20 కోట్లతో అంతర్గత రోడ్లు డ్రైనేజీలు నిర్మించామని తెలిపారు. డ్రైనేజీల కు, రోడ్ల పునరుద్ధరణకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంటే.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు. పదేళ్లలో కరీంనగర్ లో ఒక్క వర్షానికే రోడ్లు మునిగాయని, ప్రధాన రహదారులన్నీ బ్లాక్ అయ్యాయని అన్నారు. వర్షం నీళ్లు నిలిచే డేంజర్ స్పాట్ల దగ్గర పది కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ వర్క్ షాప్, టూటౌన్ పోలీస్ స్టేషన్, రాంనగర్ బస్ స్టాప్ వద్ద నీళ్లు నిలవకుండా కల్వర్టుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అవినీతికి అడ్డుకట్ట



వేశామని, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం లేదని అన్నారు. నగర బ్యూటిఫికేషన్ విషయంలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బ్యూటిఫికేషన్ లో కరీంనగర్ నంబర్ వన్ ఉండేలా చేస్తామన్నారు. కొత్తగా ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇలా కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తుంటే.. రూపాయి కూడా పెట్టలేదంటారా? మీలాగా పబ్లిసిటీ పిచ్చిలో మేం పడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అభివృద్ధి చేసుకుంటూ పోతున్నాం.. ప్రజలకు జవాబు దారితనంగా ఉంటామన్నారు. బీఆర్ఎస్ కథ ముగిసిందని, మాటలతో నడిపించే బీజేపీ కథ కూడా ముగుస్తుందని అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని తెలిపారు.ప్రజల్లోకి సంక్షేమ పథకాలు కార్పోరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్

గత రెండేళ్లుగా ప్రభుత్వం అమలు పరస్తున్న రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు లాంటి సంక్షేమ పథకాలను పొందుతున్న లబ్ధి దారుల వద్దకు వెళ్లి మద్దతు కోరుతామని రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఓటు అడుగుతామని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్,ఎండి తాజ్,పిట్టల రవీందర్,కుర్ర పోచయ్య,మాసూమ్ ఖాన్,కిరణ్ రెడ్డి,ముల్కల యోన, బషీర్, భారీ,ఖలీల్, సుదర్శన్,తోట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
18 జనవరి
2026

# మున్సిపల్ పీఠంపై మళ్లీ జెండా ఎగరవేసేనున్న మహిళ

**మున్సిపల్ చైర్మన్‌గా జనరల్ మహిళకు ఖరారు...**

**వార్డుల వారీగా రిజర్వేషన్లు సైతం ఖరారు..**

**టికెట్ల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసిన నాయకులు... చైర్మన్ పీఠంపై పలువురు గురి**




**కోదాడ,జనవరి17(నినాదం):** రాష్ట్రంలో ఎన్నికల వేడి కొనసాగుతూనే ఉంది. నెల రోజుల క్రితం గ్రామాలలో స్థానిక ఎన్నికలలో హడావుడి కొనసాగింది. ప్రస్తుతం మళ్ళీ మున్సిపల్ ఎన్నికల వేడి పట్టణాలకు చేరింది. త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ సమక్షంలో శనివారం కలెక్టర్ కార్యాలయంలో వార్డుల వారీగా రిజర్వేషన్లు, చైర్మన్ పదవికి రిజర్వేషన్ ఖరారు చేశారు.... కోదాడ మున్సిపాలిటీలో జనరల్ కేటగిరిలో 18 స్థానాలు, ఎస్టీ కాటగిరీలో రెండు, ఎస్సీ కేటగిరీలో ఐదు, బీసీ కేటగిరీలో 10 స్థానాలలో రిజర్వేషన్ ప్రకటించారు.. వార్డుల వారిగా 1 జనరల్ ఉమెన్,2 ఎస్టీ జనరల్, 3 ఎస్సీ జనరల్ , 4 ఎస్టీ ఉమెన్,5 జనరల్, 6 ఎస్సీ ఉమెన్, 7 జనరల్ 8 బీసీ ఉమెన్, 9 ఎస్సీ జనరల్, 10 జనరల్, 11జనరల్ ఉమెన్,12 జనరల్ ఉమెన్, 13 బీసీ ఉమెన్,14 బీసీ జనరల్, 15 బీసీ జనరల్,16 బీసీ జనరల్, 17 బీసీ జనరల్ 18 జనరల్, 19 జనరల్, 20 జనరల్, 21 బీసీ ఉమెన్, 22 జనరల్, 23 జనరల్ ఉమెన్,24 జనరల్, 25 జనరల్ ఉమెన్,26 జనరల్ వుమెన్, 27 జనరల్, 28 జనరల్ వుమెన్, 29 ఎస్సీ ఉమెన్, 30 బీసీ ఉమెన్, 31 జనరల్ వుమెన్, 32 బీసీ జనరల్, 33 ఎస్సీ జనరల్, 34 జనరల్ ఉమెన్, 35 బిసి ఉమెన్...లకు కేటాయించారు....

**చైర్మన్ పీఠం మళ్లీ మహిళకే.**

కోదాడ మున్సిపల్ చైర్మన్ పీఠం మళ్లీ మహిళకే దక్కింది. ప్రస్తుతం జనరల్ మహిళా కావడంతో, వరుసగా మూడవసారి మున్సిపల్ పీఠంపై మహిళ జండా ఎగరవేయునుంది... దీంతో మహిళా మణులు తమ ఆనంద వ్యక్తం చేస్తున్నారు... తమ సతీమణికే టికెట్టు ఇప్పించుకునేలా పట్టణంలోని పలువురు ముఖ్య నేతలు స్థానిక ఎమ్మెల్యే మంత్రి వద్దకు క్యూ కట్టారు... వార్డుల వారీగా కూడా తమకు టికెట్ కేటాయించుకునేలా నేతలను ప్రసన్నం చేసుకునేందుకు సిద్ధమయ్యారు... గతంలో పోటీ చేసి ఓటమిపాలైన నేతలు మళ్లీ బరిలో నిలిచి సానుభూతితో గెలవాలని ప్రయత్నాలను మొదలుపెట్టారు.


**తలనొప్పిగా మారుతుందా!**

టికెట్ల కేటాయింపు అధికార పార్టీకి తలనొప్పిగా మారే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పోటీలో సిద్ధంగా ఉన్నట్లు పలువురు నాయకులు ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా, వాట్సప్ గ్రూపులలో తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే మాకే అవకాశం ఇస్తుందని అభ్యర్థిగా నన్నే ప్రకటిస్తుందంటూ నేరుగా పోస్టు పెడుతున్నారు. మరికొంతమంది పార్టీని నమ్ముకునే వారికి అవకాశం ఇవ్వాలని, కష్టకాలంలో పార్టీకి నిలబడ్డ వారికే అండగా ఉండాలంటూ కోరుకుంటున్నారు. మరోవైపు ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ సైతం చైర్మన్ అభ్యర్థితో పాటు, 35 వార్డులలో బలమైన నాయకులని రంగంలోకి దింపాలని సిద్ధమవుతుంది.... నేడు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మీడియా సమావేశం సైతం ఏర్పాటు చేశారు.ఏది ఏమైనా ఈసారి మున్సిపల్ ఎన్నికలు మాత్రం హోరాహోరీగా కొనసాగుతాయి అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

# చీకట్లో కోల్ దందా..!

**చర్యలు లేవు?... దందా మాత్రం జోరు...!**

**రెచ్చిపోతున్న బొగ్గు అక్రమ రవాణా....!**







**గోదావరిఖని, జనవరి17 (నినాదం):** అబశ్రీశ్రీ పెద్దపల్లి జిల్లా ఎల్కలపల్లి , లక్ష్మీపురం పరిసర ప్రాంతాలు మరోసారి బొగ్గు మాఫియా అడ్డాగా మారుతున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు రవాణా మార్గాలు, రైల్వే వ్యాగన్లను లక్ష్యంగా చేసుకుని రాత్రివేళల్లో అక్రమ రవాణా జోరుగా సాగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ బొగ్గు దొంగతనం ఒక్కరోజు జరిగి ఆగిపోయే ఘటనగా కాకుండా, పూర్తిగా వ్యవస్థబద్ధమైన దందాగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముందే ప్రణాళికాబద్ధంగా చిన్న వాహనాలను సిద్ధం చేసుకుని, సింగరేణి రవాణా మార్గాల వెంట ఉన్న గేట్లు, రైల్వే లైన్ల వద్ద నుంచి బొగ్గును తరలిస్తూ, పరిసర గ్రామాల్లో ఏర్పాటు చేసిన రహస్య నిల్వ కేంద్రాలకు చేర్చుతున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఈ అక్రమ రవాణా వ్యవహారంలో మాఫియా పాత్రతో పాటు, కొన్ని కీలక వర్గాల అండదండలు ఉన్నాయన్న అనుమానాలు కూడా ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. నిఘా వ్యవస్థలు, పోలీస్ పెట్రోలింగ్, విజిలెన్స్ తనిఖీలు ఉన్నప్పటికీ బొగ్గు అక్రమ రవాణా నిర్బంధం లేకుండా కొనసాగుతుండటంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది అధికారులకు తెలియకుండా జరిగే పని కాదే?" అన్న సందేహాలు బలపడుతున్నాయి. అప్పుడప్పుడూ అక్రమ రవాణా వాహనాలు పట్టుబడుతున్నా, ఆ కేసులు చిన్నస్థాయి వ్యక్తులకే పరిమితమవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అసలు దందా నడిపిస్తున్న కీలక వ్యక్తులు మాత్రం బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. దీంతో "దొంగలు కాదూ దొంగతనాలే పట్టుబడుతున్నాయి" అన్న వ్యాఖ్యలు ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారాయి. ఎల్కలపల్లి, లక్ష్మీపురం ప్రాంతాల్లో కొనసాగుతున్న ఈ అక్రమ బొగ్గు రవాణాపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, దందా వెనుక ఉన్న అసలు మాఫియాను బయటకు తీయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే బొగ్గు దందా మరింత విస్తరించే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

**తనిఖీలల్లో పట్టుబడ్డ మినీ ట్రక్...**

ఇదిలా ఉండగా, సింగరేణి అర్జీ--3 ఓసీపీ--1 నుంచి ఎన్టిపిసి పవర్ ప్లాంట్‌కు తరలిస్తున్న బొగ్గును రైల్వే వ్యాగన్ నుంచి దొంగిలించేందుకు మంగళవారం అర్ధరాత్రి దుండగులు యత్నించారు. లక్ష్మీపురం సమీపంలో బొగ్గును వాహనంలో లోడ్ చేస్తున్న సమయంలో సమాచారం అందుకున్న సీఐఎస్ఎఫ్ బృందాలు హుటాహుటిన చేరుకుని అడ్డుకున్నారు. సీఐఎస్ఎఫ్ బృందాల రాకతో దుండగులు బొగ్గుతో నిండిన వాహనాన్ని అక్కడే వదిలి పరారయ్యారు. వాహనాన్ని స్వాధీనం చేసుకున్నప్పటికీ, ఈ ఘటన ఒక్కటే కాకుండా ఇలాంటి ప్రయత్నాలు గతంలో ఎన్నిసార్లు జరిగాయన్న ప్రశ్నలు మిగిలిపోయాయి. ఈ పరిస్థితుల్లో పోలీసులు, సింగరేణి విజిలెన్స్, రైల్వే అధికారులు సమన్వయంతో కాకుండా విడివిడిగా స్పందిస్తుండటమే మాఫియాకు లాభంగా మారుతోందన్న విమర్శలు ఉన్నాయి. ఇకనైనా సమగ్ర విచారణ, కఠిన చర్యలు లేకపోతే ఎల్కలపల్లి ప్రాంతం పూర్తిగా బొగ్గు అక్రమ దందాకు కేంద్రంగా మారే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## కాలువలో పడ్డ మేకలను కాపాడబోయి ఒకరు మృతి



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 17 (నినాదం):** చందపల్లి(డబుల్ బెడ్ రూమ్ ) కి చెందిన సయ్యద్ ఖాదర్ వ,19 సం,రాల యువకుడు పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్ చదువుతున్నాడు.అతను 16 శుక్రవారం.రోజున వారి మేకలు మేపడానికి వెళ్ళాడు.అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో చందపల్లి శివారులోని డి.83 కాలువ (పవర్ హౌస్ దగ్గరలో) నందు మేకలు పడిపోవడంతో వాటిని తీసే క్రమంలో మృతుడు ప్రమాదవషాత్తు కాలువలో పడి ఈత రాక కొట్టుకొని పోయి మృతి చెందాడు.బంధువులు అతని కొరకు వెతుకుతుండగా శనివారం ఈరోజు ఉదయం పవర్ హౌస్ దగ్గరలో చనిపోయి ఉన్నాడని,మృతుని తండ్రి ఖాదర్ పిర్యాదు పై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ తెలిపారు.

## జీడీకే 2 ఇంక్లైన్ గేట్ మీటింగ్‌లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, జనవరి 17 (నినాదం) :** జీడీకే 2 ఇంక్లైన్ గేట్ మీటింగ్‌కు రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గని కార్మికులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. కార్యక్రమాన్ని రాజ్ ఠాకూర్ టీమ్ నాయకులు కత్రోజ్ మోహన్‌బాబు, సాయికుమార్, భాస్కర్ల కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

**బైక్ ర్యాలీతో ఘన స్వాగతం..**

2ఏ గని ఉద్యోగులు 2ఏ మోరి నుంచి బైక్ ర్యాలీగా చేరుకొని ఘన స్వాగతం పలికారు. జీడీకే2 ఇంక్లైన్ వద్ద బాణాసంచా, డీజే, కోలాటాలతో కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఏరియా జీఎం లలిత్ కుమార్ అధికార బృందంతో కలిసి ఎమ్మెల్యేను ఆహ్వానించి, అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కార్మికులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగం..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కార్మికుల ప్రేమాభిమానాలు తనను ఎంతో భావోద్వేగానికి గురి చేశాయని తెలిపారు. కార్మికుడి రూపంలోనే అసెంబ్లీకి వెళ్లి వారి ఋణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. గతంలో రామగుండం ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసిన పాలనకు భిన్నంగా, ప్రజల సహకారంతో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. అసెంబ్లీలో ఇప్పటివరకు 27 సార్లు మాట్లాడే అవకాశం వచ్చిందని, ప్రతిసారి సింగరేణి కార్మికుల సమస్యలనే ప్రస్తావించానని తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాలు కొనసాగుతాయని, విజిలెన్స్ కేసులు, మారుపేర్ల సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని హామీ ఇచ్చారు. ఇంతకుముందు సింగరేణి నిధులు ఇతర ప్రాంతాలకు మళ్లించారని, ప్రస్తుతం ఆ నిధులను రామగుండం ప్రాంత అభివృద్ధికే వినియోగిస్తున్నామని చెప్పారు. గుండె సంబంధిత వ్యాధుల చికిత్స కోసం 60 రోజుల్లో క్యాథ్‌ల్యాబ్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. సింగరేణి కార్మికుల ప్రతి సమస్యకు యూనియన్లకు అతీతంగా రాజ్ ఠాకూర్ టీమ్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, తాను ఎల్లప్పుడూ కార్మికుల పక్షానే ఉంటానని మాట ఇచ్చారు.

**ఎమ్మెల్యే క్యాంటిన్‌లో కార్మికులతో కలసి టిఫిన్...**

మీటింగ్ అనంతరం క్యాంటిన్‌లో ఉద్యోగులతో కలిసి టిఫిన్ చేస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ ఠాకూర్ టీమ్ సభ్యులు శ్రీనన్న, జనగామ శ్రీనివాస్, అరగంటి కృష్ణ, రసమళ్ల కిరణ్‌తో పాటు అధికారులు, యూనియన్ నాయకులు, మహిళా ఉద్యోగులు, గని కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

**టి.ఆర్.పి జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ**

**రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టి.ఆర్.పి జెండా ఎగరవేస్తాం**

**టి.ఆర్.పి జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్**



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 17 (నినాదం):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.ఆర్.పి జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మల్లన్న జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి మాతా, శిశు కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే స్వచ్ఛందంగా రక్తదానం కార్యక్రమం నిర్వహించి,రక్తదానం ఒకరి ప్రాణదానంతో సమానమని కాశి పేట ఉదయ్ పేర్కొన్నారు. అనంతరం పెద్దపల్లి బస్టాండ్ కూడలిలో డా.బీ.ఆర్,అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి నినాదాలు చేస్తూ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో ని పార్టీని బలోపేతం చేసే దిశగా మండలాల వారిగా అధ్యక్షులను నియమించారు. పార్టీలో పనిచేసే నాయకులు కార్యకర్తలు సైనికుల పని చేసి రాబోయే ఎన్నికల్లో టి.ఆర్.పి సత్తా చూపాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి మండల అధ్యక్షుడిగా మెరుగు చందర్‌ను,ధర్మారం మండల యువజన అధ్యక్షుడిగా నెరువట్ల నరేష్‌ను,నియమించి నట్లు ప్రకటించారు. అలాగే ఇతర పార్టీల నుంచి వచ్చిన మహిళలను జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్ ఆధ్వర్యంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా, కాసిపేట ఉదయ్ మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ టి.ఆర్.పి జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీ.సీల హక్కుల కోసం పుట్టిన పార్టీ అని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో బీ.సీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఆలోచించి టి.ఆర్.పి పార్టీకి పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల జాబితా



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 17 (నినాదం)** పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం పెద్దపల్లి మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల జాబితాను ఖరారు చేశారు. 36 వార్డుల గాను వివరాలు..

1వ వార్డు,జనరల్ మహిళ,
2వ వార్డు ఎస్సీ మహిళ,
3వ వార్డు ఎస్సీ జనరల్,
4వ వార్డు బీసీ జనరల్,
5వ వార్డు జనరల్,
6వ వార్డు బీసీ మహిళ,
7వ వార్డుఎస్సీ జనరల్,
8వ వార్డు జనరల్ మహిళ,
9వ వార్డు బీసీ జనరల్,
10వ వార్డు ఎస్సీ మహిళ,
11వ వార్డు బీసీ మహిళ,
12వ వార్డు జనరల్,
13వ వార్డు జనరల్,
14వ వార్డు జనరల్,
15వ వార్డు బీసీ జనరల్,
16వ వార్డు జనరల్,
17వ వార్డు జనరల్,
18వ వార్డు జనరల్,
19వ వార్డు ఎస్టీ జనరల్,
20వ వార్డు బీసీ మహిళ,
21వ వార్డు బీసీ జనరల్,
22వ వార్డు జనరల్ మహిళ,
23వ వార్డు బీసీ జనరల్,
24వ వార్డు బీసీ మహిళ,
25వ వార్డు జనరల్ మహిళ,
26వ వార్డు జనరల్,
27వ వార్డు జనరల్ మహిళ,
28వ వార్డు బీసీ మహిళ,
29వ వార్డు జనరల్ మహిళ,
30వ వార్డు బీసీ మహిళ,
31వ వార్డు బీసీ జనరల్,
32వ వార్డు జనరల్ మహిళ,
33వ వార్డు జనరల్ మహిళ,
34వ వార్డు బీసీ జనరల్,
35వ వార్డు జనరల్ మహిళ,
36వ వార్డు జనరల్ మహిళ,ఈ విధంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు.

## గ్రామంలో రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న కేజీవీల్స్ లపై కొరడా

**రోడ్లను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**రోడ్లపై కేజీవీల్స్ తో ట్రాక్టర్స్ నడిపినట్లయితే కఠిన చర్యలు**

**జూలపల్లి ఎస్.ఐ.సనత్ కుమార్**



**పెద్దపల్లి రూరల్ జనవరి 17 (నినాదం) :** గత రెండు రోజులుగా వివిధ గ్రామాల్లో రోడ్లపై మూడు కేజీవీల్స్ ట్రాక్టర్లు విచ్చలవిడిగా తిరుగుతున్నాయా సమాచారం మేరకు జూలపల్లి ఎస్.ఐ సనత్ కుమార్ వాటిని అదుపులోకి తీసుకొని మండల తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా జూలపల్లి ఎస్.ఐ.సనత్ కుమార్ మాట్లాడుతూ,గ్రామాల్లో కేజీ వీల్స్ ట్రాక్టర్లు ఉన్నటువంటి వారు వ్యవసాయ పనుల్లో భాగంగా కేజీ వీల్స్ తో ట్రాక్టర్లు రోడ్లపై నడుపుతూ,ప్రభుత్వం వారు కోట్లు వెచ్చించి పోసిన రోడ్డులు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని అన్నారు. నూతనంగా వేసిన రోడ్డు సుమారుగా 20 సం,రాల వరకు చెడిపోకుంట ఉంటుందని అన్నారు. కేజీ వీల్స్ ట్రాక్టర్ కు అదనంగా పట్టీలను బిగించి నడుపుతే రోడ్డులు చెడిపోకుండా ఉంటాయని అది మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు. యజమానుల స్వలాభాల కోసం పట్టీలు బిగించుకోకుండా, నేరుగా కేజీ వీల్స్ రోడ్డుపై నడపడంతో 20 ఏళ్లు బదులు అన్నది కాలంలోనే చెడిపోయి రాకపోకలకు ఇబ్బందికరంగా ఏర్పడుతుందని అన్నారు. మండల పరిధిలోని రైతులు ట్రాక్టర్లను వ్యవసాయ పనుల కోసం కేజీ వీల్స్ వాడుతున్నప్పుడు వాటికి పట్టీలు పికించుకోవాలని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది.



# తండ్రి ఆశయాన్ని కొనసాగిస్తున్న కుమారులు

**సొంత ఖర్చులతో 30 ఏండ్లుగా అన్నదానం నిర్వహించిన జొన్నలగడ్డ నాగేశ్వరరావు**

**ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన నాగేశ్వరరావు**

**తండ్రి ఆశయాన్ని సాధించేందుకు ముందుకు వచ్చిన కుమారులు...**

**నేడు ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు**

**ఎన్ని ఆటంకాలు వచ్చినా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామంటున్న కుటుంబం...**




**కోదాడ,జనవరి27(నినాదం):** తెలుగోడి ఆత్మగౌరవం ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు... ప్రతి పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలి అని కిలో రెండు రూపాయలకు ఉచిత బియ్యం ప్రవేశపెట్టిన ఉదాసీనుడు...అన్ని వేషధారణలతో ప్రజలను మెప్పించి... రాజకీయాలంటే కేవలం రాచరికం కాదని... అది అందరికీ హక్కులను ఇచ్చే గొప్ప వేదిక అని ప్రశ్నించే తత్వాన్ని ప్రజలకు నేర్పిన ధీరోదాత్తుడు... ఆయనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు.... తెలుగోడి గుండెల్లో ఇప్పటికీ ఎప్పటికీ నిలిచే మన ఎన్టీవోడు... ఆయన మరణించి 30 సంవత్సరాలు అయినా ఆయన పాటలేని సినిమా ....ఆయన మాటలేని ఊరు...ఆయన బాటలేని రాజకీయం ఎక్కడ కనిపించదు... ఒక్క రూపాయి ఆశించకుండా ఇప్పటికీ ఆయన మీద తన అభిమానం చాటే అభిమానులు ఉన్నారు... అందులో ఒక కుటుంబం సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన జొన్నలగడ్డ నాగేశ్వరరావు కుటుంబం... నాగేశ్వరరావు సతీమణి ఈశ్వరమ్మ, పెద్ద కుమారుడు వెంకట రంగారావు ,చిన్న కుమారుడు నరేష్ ఎన్టీఆర్ కి వీర అభిమానులు... ఎన్టీఆర్ పై అభిమానాన్ని ప్రతి ఏటా జనవరి 18 వ తారీఖున ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఒక పండుగలా గ్రామములో నిర్వహిస్తారు. గ్రామంలోని ప్రతి ఒక్కరిని పేరు పేరునా పిలిచి అన్నదానం కార్యక్రమం చేసి అన్న గారి ఆశయాలను సాధించాలని కోరుతారు. గత 30 సంవత్సరాలుగా తమ సొంత ఖర్చులతో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం చేసి అందరి చేత శభాష్‌అనిపించుకుంటున్నారు నాగేశ్వరరావు కుటుంబం...

**గుండెపోటుతో నాగేశ్వరావు మృతి...**

అయితే ఇటీవల నాగేశ్వరరావు గుండెపోటుతో మృతి చెందాడు... నాగేశ్వరా మృతితో ఇక ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించకపోవచ్చునీ గ్రామస్తులు అనుకున్నారు. కానీ నాగేశ్వరరావు కుమారులు రంగారావు, నరేష్ లు సైతం నాన్న బాటలోనే నడుస్తూ ఎన్టీఆర్ పై ఉన్న తమ అభిమానాన్ని చాటుకుంటూ ప్రతి ఏటా వర్ధంతి కార్యక్రమం ఘనంగా ఏర్పాట్లు చేస్తూ విజయవంతం చేసేందుకు కృషి చేస్తామంటున్నారు... మా ప్రాణం ఉన్నంతవరకు వర్ధంతిని ప్రతి ఏటా నిర్వహిస్తామని నినాదం పత్రికతో వారు పేర్కొన్నారు...

**నేడు వర్ధంతికి ఏర్పాట్లు....**

ఖానాపురం గ్రామంలో నేడు వర్ధంతి కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి ముఖ్య నేతలు హాజరు అవుతున్నట్లు తెలిపారు.. వర్ధంతి కార్యక్రమానికి టిడిపి శ్రేణులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు...

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం 18
జనవరి 2026

## నేడు ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి...

**-సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**



**కోదాడ,జనవరి17(నినాదం):**
నేడు ఖమ్మంలో జరుగు సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బహిరంగ సభకు ఇన్స్ట్రక్టర్ లు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలం నుండి 50 మంది జనసేన కార్యకర్తలకు శిక్షణ ఇప్పించి పంపించినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణా సాయుధపోరాటంతో పాటు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా దున్నేవాడిదే భూమి అన్న నినాదంతో , వెట్టిచాకిరికి వ్యతిరేఖంగా దోపిడికి , పెత్తందారి విధానంకు వ్యతిరేఖంగా పోరాటం చేయడమే కాకుండా లక్షలాది ఎకరాల భూమిని పంపిణీ చేసిన ఘనత సీపీఐది అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతవిద్వేషాలు రెచ్చకొడుతూ రాజ్యాంగాన్ని మార్చె ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. నేడు జరిగే సభకు...సుమారు 40దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారనని , లక్షలాది మంది ఈ ప్రదర్శన బహిరంగ సభలో పాల్గొంటున్నారని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్ధం కృష్ణారెడ్డి పర్యవేక్షించిన ఈ కార్యక్రమంలో... బత్తిని వీరబాబు నూతన సర్పంచ్ వాడ కొప్పుల ఉమా లింగయ్య యాదవ్ సహాయ కార్యదర్శి నరేష్ సీనియర్ కామ్రేడ్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల్లో గెలుపొందిన సాయి జట్టు



**చింతపల్లి, జనవరి 17 ( నినాదం)** మండల కేంద్రంలో నిర్వహించిన స్నేహ పూర్వక క్రికెట్ పోటీలలో కంచు గట్ల సాయి జట్టు గెలుపొందడం పట్ల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. లోకల్ బాయ్స్ క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా నిర్వహించిన ఈ పోటీల్లో సాయి జట్టు గెలుపొందడంతో క్రీడాకారులు ఆనందంతో బాణాసంచా కాల్చి డాన్సులు చేశారు. ఈ కార్యక్రమంలో వెన్నం బాలు, అరవింద్, సముద్రాల అదిత్, నాజర్ , వంశీ, శివ, ముఖ్బాద్, కృష్ణ, విజ్జు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మౌని అమావాస్య ఎఫెక్ట్

## హైదరాబాద్ క్యూ కట్టిన వాహనాలు



**కోదాడ,జనవరి17(నినాదం):**
ఆంధ్ర ప్రాంతం నుండి హైదరాబాదుకు వాహనాలు క్యూ కట్టాయి. ఆదివారం సెలవు ఉన్నప్పటికీ మౌని అమావాస్య ఉండడంతో సంక్రాంతికి ఆంధ్రకు వెళ్లిన వారు శనివారం సాయంత్రం తిరుగు ప్రయాణమయ్యారు. దీంతో హైదరాబాద్ విజయవాడ రహదారిపై వాహనాల రద్దీ భారీగా పెరిగింది. రామాపురం క్రాస్ రోడ్ వద్ద, కొమరబండ వద్ద పోలీసులు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ను క్లియర్ చేసారు.

## తెలుగు రాష్ట్రాల్లో సినిమా టికెట్ ధరల పెంపు: వినోదమా లేక దోపిడీయా?

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల పెరిగిన సినిమా టికెట్ ధరలు కేవలం సామాన్యుడి జేబుకు భారంగా మారడమే కాకుండా, ఒక తీవ్రమైన సామాజిక ఆర్థిక చర్చకు దారితీశాయి. అసలు సినిమా అనేది ఒక ప్రజా వినోద సాధనమా లేక లాభమే పరమావధిగా సాగే వ్యాపారమా? అనే ప్రాథమిక ప్రశ్న ఇక్కడ తలెత్తుతోంది. సినిమా ఒక సృజనాత్మక కళగా పుట్టినప్పటికీ, కాలక్రమేణా భారీ పెట్టుబడులతో కూడిన హై-స్టేక్స్ పరిశ్రమగా రూపాంతరం చెందింది. ప్రేక్షకుడికి ఇది రెండున్నర గంటల కాలక్షేపం అయితే, నిర్మాతకు వందల కోట్ల పెట్టుబడికి రెట్టింపు లాభం వెనక్కి తెచ్చే రేసు. ఈ రెండు దృక్పథాల మధ్య సమతుల్యత దెబ్బతిన్నప్పుడే ఈ ధరల వివాదం మొదలవుతోంది.

**సమస్య మూలాలు:**
భారీ బడ్జెట్ చిత్రాల పేరుతో ధరలను పెంచడాన్ని విశ్లేషిస్తే, ఇక్కడ నాణేనికి రెండు పార్శ్వాలు కనిపిస్తాయి. అంతర్జాతీయ స్థాయి విజువల్స్, భారీ తారాగణాన్ని అందించడానికి వందల కోట్లు ఖర్చు చేస్తున్నామని నిర్మాతలు వాదిస్తారు. ఫలితంగా, పంపిణీదారులు థియేటర్ యాజమాన్యాలు మొదటి పది రోజుల్లోనే ఆ పెట్టుబడిని రాబట్టుకోవాలనే ఒత్తిడికి లోనవుతున్నారు. ?అయితే, ఒక చేదు నిజం ఏమిటంటే బడ్జెట్‌లు పెరగడానికి ప్రధాన కారణం కేవలం తెరపై కనిపించే “విజువల్ గ్రాండియరు మాత్రమే కాదు, నటీనటులు, సాంకేతిక నిపుణుల భారీ రెమ్యూనరేషన్లు కూడా. నిర్మాత తీసుకునే ఈ రిస్క్ భారాన్ని నేరుగా ప్రేక్షకులపై మోపడం ఎంతవరకు న్యాయం? భారీ బడ్జెట్ అనేది ప్రతిష్ట కోసం తీసుకునే నిర్ణయం తప్ప, అది ప్రేక్షకుల అవసరం కాదు. అగ్ర హీరోల ఇమేజ్ కోసం సామాన్యుడి జేబుకు చిల్లు పడటం నైతికంగా సమర్థనీయం కాదు. లాభాల్లో సింహభాగం కేవలం నిర్మాత, పంపిణీదారులు నటీనటులు, దర్శకుని చేతుల్లోకి వెళు న్నప్పుడు, ఆ ఖర్చును కార్మికుడి కష్టార్జితంతో భర్తీ చేయాలనుకోవడం చర్చించాల్సిన అంశం.

**ఈ ధోరణి ఎక్కడ మొదలైంది?**
దీనికి ఒక నిర్దిష్ట వ్యక్తిని బాధ్యుడిని చేయలేకపోయినా, ‘భారీ చిత్రాలు’ సంస్కృతి ద్వారా ఇది టాలీవుడ్‌లోకి ప్రవేశించింది. పాన్-ఇండియా సిని మాల వెల్లువతో బడ్జెట్ పరిమితులు దాటిపోవడంతో, ప్రభుత్వాల నుండి ప్రత్యేక అనుమతులు తెచ్చుకుని ధరలు పెంచడం ఒక ఆనవాయితీగా మారింది. గతంలో కేటగిరీల వారీగా స్థిరమైన ధరలు ఉండేవి. కానీ ఇప్పుడు అది లాబీయింగ్ ఆధారిత ధరల నమూనాగా మారింది. అగ్ర హీరోలు, దర్శకుల సినిమాలతో మొదలైన ఈ ట్రెండ్ ఇప్పుడు మధ్యస్థ బడ్జెట్ సినిమాలకు కూడా పాకుతోంది.

**భారీ బడ్జెట్ అంటేనే గొప్పదా?**
ఒక సామాన్య ఉద్యోగి తన కుటుంబంతో కలిసి నెలకు రెండు సినిమాలు చూడలేని స్థితికి చేరుకున్నప్పుడు, ఆ పరిశ్రమ పతనం మొదలైనట్టే. నేడు భారీ బడ్జెట్ పేరుతో జరిగే ఖర్చులో ఎక్కువ భాగం కృత్రిమమైన ‘హైప్ల సృష్టించడానికే పోతోంది. దీనిని రికవరీ చేయడానికి ధరలు పెంచడం అనేది ప్రేక్షకులపై మోపుతున్న ‘బలవంతపు పన్ను’ వంటిది. ?అధిక ధరలు మధ్య తరగతి ప్రేక్షకులను థియేటర్లకు దూరం చేసి ‘ ఓటిటి ‘ వైపు మళ్ళిస్తున్నాయి. పైగా మొదటి వారం పెంచే ఈ రేట్ల వల్ల పైరసీ కూడా పెరుగుతోంది.

**-జనక మోహన రావు దుంగ**
**8247045230**

# భారతీయ ప్రజాస్వామ్య చారిత్రక చిహ్నం...పాత పార్లమెంట్ భవనం

**జనవరి 18, 1927...పాత పార్లమెంట్ భవనం ప్రారంభ దినం**

భారతదేశం స్వాతంత్ర్యానికి ముందే బ్రిటిష్ పాలకులు నిర్మించిన పార్లమెంట్ భవనం, దేశ ప్రజాస్వామ్యానికి నాంది పలికింది. 1927 ఆగస్టు 18న ప్రారంభమైన ఈ భవనం భారత రాజకీయ, చారిత్రక, సాంస్కృతిక పరిణామాలకు పునాది వేసింది. ఇది వృత్తాకార రూపంతో ప్రత్యేకమైన నిర్మాణ శైలికి ఉదాహరణగా నిలిచింది.పార్లమెంట్ భవన నిర్మాణానికి 1919లో బ్రిటిష్ ప్రభుత్వం పునాది వేసింది. ఈ ప్రాజెక్ట్ రూపకల్పనకు ఎడ్విన్ లుటియన్స్ మరియు హెర్బర్ట్ బేకర్, బ్రిటిష్ రాజ్ ప్రతిష్ఠాత్మక ఆర్కిటెక్ట్‌లు, వ్యవహరించారు. వృత్తాకార డిజైన్‌తో రూపొందించబడిన ఈ భవనం 560 అడుగుల వ్యాసార్థాన్ని కలిగి ఉంది. భారతీయ శిల్పకళ, పాశ్చాత్య నిర్మాణ శైలుల మేళవింపుతో రూపొందించ బడింది. 1921 నుంచి 1927 వరకు ఆరు సంవత్సరాల పాటు భవన నిర్మాణం జరిగింది. ఈ ప్రాజెక్టు కోసం 83 లక్షల రూపాయల భారీ ఖర్చు జరిగింది.భవనానికి మధ్యభాగంలో గుమ్మటం (డోమ్) ఉంది, ఇది భారతీయ ఆచారాన్ని ప్రతిబింబిస్తుంది. భవనం చుట్టూ సుందరమైన తోటలు, పార్కులు నిర్మించ బడ్డాయి. భవనం మొత్తం మూడు ముఖ్యమైన మండపాలను కలిగి ఉంది:లోక్‌సభ (జన ప్రతినిధుల సభ), రాజ్యసభ (సభ్యుల మండలి), సెంట్రల్ హాల్ (చారిత్రక సమావేశాలకు కేంద్రం). ఈ మండపాలు భవనంలో ప్రజాస్వామ్యానికి ప్రాథమిక వేదికలుగా ఉన్నాయి. సెంట్రల్ హాల్ ప్రత్యేకత ఏమిటంటే, ఇదే ప్రాంతంలో 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం ప్రకటించ బడింది.భారత పార్లమెంట్ భవనం అనేక చారిత్రక సంఘటనలకు వేదికగా




నిలిచింది.బ్రిటిష్ ఇండియా లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశాలకు ఉపయోగించ బడింది.భారత జాతీయ కాంగ్రెస్ వంటి సంస్థలు ఇక్కడ అనేక చర్చలు జరిపాయి.1947 ఆగస్టు 15న, భారత స్వాతంత్ర్యం ప్రకటించిన తర్వాత, మొదటి పార్లమెంట్ సమావేశం ఈ భవనంలోనే జరిగింది.భారత రాజ్యాంగం కూడా ఈ భవనంలో రచించ బడింది.

1950లో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పుడు, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి ప్రధాన కేంద్రంగా నిలిచింది.భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఈ భవనం ప్రత్యేక స్థానం కలిగి ఉంది. అయితే కాలక్రమేణా, భవనపు అవసరాలు దేశ ప్రజల అవసరాలకు తగినట్లు మారే అవకాశం లేకపోయింది.1927లో నిర్మించిన ప్రస్తుత పార్లమెంటు భవనంలో నేటి అవసరాలకు తగినంత స్థలం లేకపోవడంతో పాటు తగినన్ని సౌకర్యాలు కొరవడడంతో నూతన పార్లమెంటు భవన నిర్మాణానికి 2020 డిసెంబరు 10న భారత ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసారు. 2023 మే 28న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. 2023 సెప్టెంబరు 19న నూతన భవనంలో పార్లమెంట్ ఉభయ స.....................భల కార్యకలాపాలు ప్రారంభించ బడ్డాయి. ఇది ఆధునిక సదుపాయాలు, విస్తృత వసతులతో నిర్మించ బడింది.అయినప్పటికీ, పాత పార్లమెంట్ భవనం చారిత్రక వారసత్వంగా నిలిచి భారత ప్రజాస్వామ్య పునాది మీద వెలుగు నింపుతోంది.పాత పార్లమెంట్ భవనం కేవలం ఒక భవనం మాత్రమే కాదు; ఇది భారతదేశ ప్రజాస్వామ్య, స్వాతంత్ర్య యుగానికి చారిత్రక సాక్ష్యం. ఇది ప్రజల భావప్రకటన, సమానత్వం, స్వేచ్ఛల సాధనకు వేదికగా నిలిచింది. భారతదేశ చరిత్రలో పాత పార్లమెంట్ భవనం అనతి కాలం గడిచిన తర్వాత కూడా గౌరవప్రదమైన గుర్తుగా నిలుస్తుంది. భవిష్యత్తు తరాలకు ఇది ప్రజాస్వామ్య ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తుంది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్ 9440595494**

### మిర్యాలగూడమున్సిపాలిటీ జనరల్ మహిళ,

## 48 వార్డుల రిజర్వేషన్లు ఖరారు



**మిర్యాలగూడ జనవరి 17(నినాదం):-**రాష్ట్రంలోని మునిసిపల్ ఎన్నికలు -2026లో భాగంగా మునిసిపల్ కార్పొరేషన్ మేయర్, మునిసిపల్ చైర్మన్ల రిజర్వేషన్లను శనివారం ఖరారు చేశారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా జనరల్ మహిళ కు కేటాయిస్తూ రిజర్వేషన్ ఖరారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని 48 వార్డులకు రిజర్వేషన్ ఖరారు చేశారు.
1 వార్డ్ బీసీ మహిళ, 2 వార్డ్ జనరల్ మహిళ,
3 వార్డు జనరల్ మహిళ,
4వార్డు జనరల్, 5 వార్డు ఎస్టీ మహిళ, 4
6 వార్డు ఎస్టీ జనరల్, 7 వార్డు జనరల్ మహిళ, 8 వార్డు జనరల్, 9 వార్డు ఎస్సీ జనరల్, 10 వార్డు బీసీ మహిళ,11 వార్డు ఎస్సీ జనరల్, 12 వార్డు జనరల్ మహిళ,13 వార్డు జనరల్, 14 వార్డు జనరల్, 15 వార్డు ఎస్సీ మహిళ, 16 వార్డు ఎస్సీ మహిళ,
17వార్డు జనరల్ మహిళ,18 వార్డు ఎస్సీ జనరల్,
19 వార్డు బీసీ జనరల్, 20 వార్డు జనరల్ మహిళ,
21 వార్డు బీసీ మహిళ, 22 వార్డు బీసీ జనరల్, 23 వార్డు బీసీ జనరల్, 24 వార్డు బీసీ మహిళ,
25 వార్డ్ ఎస్టి జనరల్, 26 వార్డ్ బీసీ జనరల్, 27 వార్డు జనరల్ మహిళ, 28 వార్డు జనరల్, 29 వార్డు జనరల్, 30 వార్డు బీసీ మహిళ, 31 వార్డు బీసీ మహిళ, 32 వార్డు జనరల్, 33 వార్డు జనరల్ మహిళ, 34 వార్డు జనరల్ మహిళ,
35 వార్డు జనరల్, 36 వార్డు బీసీ మహిళ,
37 వార్డ్ బీసీ జనరల్, 38 వార్డు జనరల్ మహిళ,
39 వార్డు జనరల్, 40 వార్డు జనరల్, 41వార్డు జనరల్ మహిళ,
42 వార్డు బీసీ మహిళ,
43 వార్డు జనరల్ మహిళ,
44 వార్డ్ జనరల్, 45 వార్డు బీసీ జనరల్,
46 వార్డు బీసీ జనరల్,
47 వార్డు బీసీ జనరల్, 48 వార్డ్ జనరల్ మహిళకు రిజర్వు అయినట్టు అధికారులు పేర్కొన్నారు.

## తహసీల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వ్యక్తిని రిమాండ్ కు తరలింపు



**మునుగోడు, జనవరి 17 (నినాదం):**
మునుగోడు నియోజకవర్గం,యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల తహసిల్దార్ డి. వీరబాయి ఇచ్చిన పిటిషన్ మేరకు చౌటుప్పల్ మండలంలోని భూభారతి రిజిస్ట్రేషన్ లావాదేవీలలో తక్కువ స్టాంప్ డ్యూటీ చెల్లించిన కేసులకు సంబంధించిన వ్యక్తులు తమ యూజర్ ఐడి లను ఉపయోగించి భూభారతి రిజిస్ట్రేషన్ బుక్ చేసి దురుద్దేశంతో ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించారు. తాహసిల్దార్ పిటిషన్ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి శనివారం ఒక్కరిని రిమాండ్కు తరలించారు. రిమాండ్ పంపినవారి వివరాలు: తోర్పునూరి లింగస్వామి తండ్రి ఇస్తారి, వయసు (35) వృత్తి వ్యాపారం, కులం గౌడ్, నివాసం చౌటుప్పల్ లోకల్, యాదాద్రి భువనగిరి జిల్లా, ప్రభుత్వానికి నష్టం కలిగించే చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు తెలిపారు.

# హిందీ సాహిత్య దిగ్గజం హరి వంశ్ రాయ్



జనవరి 18...హరివంశ్ రాయ్ బచ్చన్ వర్ధంతి

డాక్టర్ హరివంశ్ రాయ్ బచ్చన్ ( 1907 నవంబరు 27 – 2003 జనవరి 18) 20 వ శతాబ్దం ప్రారంభంలో హిందీ సాహిత్యంలోని నయీ కవితా సాహిత్య ఉద్యమం లోని భారతీయ కవి. హిందీ సాహిత్యంలో సాటిలేని వారసత్వా న్ని మిగిల్చిన సాహిత్య దిగ్గజం ఆయన. 20వ శతాబ్దపు ఛాయా వాద ఉద్యమం మార్గదర్శకునిగా పరిగణించబడే హరివంశ్ రాయ్ బచ్చన్ గురించి ప్రస్తావించ కుండా హిందీ సాహిత్యం గురించి ప్రస్తావిం చడం సాధ్యం కాదు. 60 సంవత్స రాల పాటు సాగిన సాహిత్య జీవితంతో, బచ్చన్ 30కి పైగా కవితలు రాశారు. ప్రతి ఒక్కటి శక్తివంతమైన చిత్రాలతో, సమ కాలీన సామాజిక, రాజకీయ పరిస్థితులను ప్రతిబింబించేలా ఉన్నాయి. హరివంశ్ రాయ్ బచ్చన్ బ్రిటిష్ ఇండియా లోని యునైటెడ్ ప్రావి న్సెస్ ఆఫ్ ఆగ్రా లోని ప్రతాప్ గఢ్ జిల్లాకు చెందిన బాబు పట్టి గ్రామం లో కాయస్థ కులంలోని శ్రీవాస్తవ వంశానికి చెందిన అవధి భారతీయ హిందూ కుటుంబంలో నవంబర్ 27, 1907న జన్మించారు.ఆయన ముందు శ్యామాను వివాహం చేసుకోగా, ఆమె త్వరగా మరణించడంతో మళ్లీ తేజీ బచ్చన్‌ను వివాహం చేసుకున్నారు. అనేక ప్రసిద్ధ కవితలు వ్రాసారు. సిల్సిలా (1981), ఆలాప్ (1977) మరియు ఫిర్ భీ (1972) అనే బాలీవుడ్ చిత్రాలలో గీత రచయి తగా కూడా పనిచేశారు. 1941 నుండి 1957 వరకు, అలహా బాద్ విశ్వ విద్యాలయంలో ఆంగ్ల విభాగంలో అధ్యాపకునిగా బోధిం చారు. ఆ తరువాత రెండు సంవత్స రాలు కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయానికి చెందిన సెయింట్ కాథరీన్ కళా శాలలో ప్రఖ్యాత ఐరిష్ రచయిత డబ్ల్యూ.బి.యీట్స్ రచనలపై పి.హెచ్.డి చేసారు. కేంబ్రిడ్జ్ యూనివర్శిటీలో పి హెచ్ డి చేసిన మొదటి భారతీయునిగా గుర్తింపు పొందారు.హరివంశ్ రాయ్ హిందీ కవిత్వం రాసేటప్పుడు సాధారణంగా సాంప్ర దాయంగా ఉపయోగించే శ్రీవాస్తవ వంశ పేరుకు బదులుగా “బచ్చను (బాలుడు) అనే కలం పేరును ఉపయో గించారు. భారత దేశానికి తిరిగి వచ్చిన తరువాత, అలహాబాద్ విశ్వ విద్యాలయంలో ఆంగ్ల సాహిత్యం బోధించారు. అలహా బాద్‌లోని ఆల్ ఇండియా రేడియోలో కూడా పని చేశారు. బచ్చన్ అనేక హిందీ భాషలలో (హిందూస్థానీ, అవధి) నిష్ణాతులు. దేవనాగరి లిపిలో రాసిన కవితల్లో హిందూస్థానీ పదజాలం విస్తృతంగా వాడారు. ఒమర్ ఖయ్యామ్ చేత పర్షియన్, ఉర్దూ కవిత్వం పట్ల ప్రభావితమయ్యారు.బచ్చన్ తన ప్రారంభ రచన మధుశాల ద్వారా అనూహ్య గుర్తింపు పొందారు. సామాన్యుడి దృక్కోణంలో రాసిన ఆయన కవితలు దేశంలోని అసంఖ్యాక సామాన్యులకు స్వరం వినిపిం చాయి. బచ్చన్ కవిత్వం స్వేచ్ఛ కోసం సామాన్యుని కోరిక, జీవితం, మరణం, ప్రేమ, వాంఛ మొదలైన అనేక ఇతి వృత్తాలతో ముడి పడి ఉంది. హరివంశ్ రాయ్ అనేక కవితలు ఆయన వ్యక్తిగత జీవితం, విషాదాల నుండి ప్రేరణ పొందాయి. బచ్చన్ రచించిన చాలా కవితలలో ప్రేమికుడి వేదన ప్రధానమైన ఇతివృత్తాలలో ఒకటిగా నిలిచింది. మధుశాల అనేది 135 పద్యాల కవిత్వం, ఇది హరివంశరాయ్ బచ్చన్‌ను ఎనలేని గుర్తింపు తెచ్చి పెట్టింది. ఆంగ్లం, మలయాళం, బెంగాలీ మరియు మరాఠీలోకి అనువదించ బడింది. హరివంశ్ రాయ్ బచ్చన్ రచించిన అత్యంత ప్రజాదరణ పొందిన కవితలలో ఇది ఒకటి. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనే వారికి ప్రేరణగా బచ్చన్ అగ్నిపథ్ల అనే కవితను రాశారు. 1969లో సాహిత్య అకాడమీ అవార్డుతో బచ్చన్ ను సత్క రించారు. 1976 లో హిందీ సాహిత్యానికి చేసిన సేవకు గాను పద్మ భూషణ్ పురస్కారాన్ని అందు కున్నారు. ఆయన భార్య తేజీ బచ్చన్ సామాజిక కార్యకర్త. హరివంశ్ రాయ్ కుమారుడు, మనుమడు పరిచయం అక్కరలేని ప్రఖ్యాత హిందీ నటులు అమితాబ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్. హిందీ సాహిత్యంలో తనదంటు ప్రత్యేక ముద్ర వేసుకున్న బచ్చన్ దీర్ఘకాలిక అనారోగ్యానికి గురై, 2003 జనవరి 18న తనువు చాలించారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్ 9440595494**

## బహుముఖ ప్రజ్ఞాశాలి నాళం కృష్ణారావు

### జనవరి 18...నాళం కృష్ణారావు జయంతి



నాళం కృష్ణారావు (జనవరి 18 , 1881 – మార్చి 17, 1961) బాల సాహిత్యబ్రహ్మ, మధుర కవి. తెలుగు వైతాళికుడు. సంఘ సంస్కర్త. గౌతమీ గ్రంథాలయం స్థాప కుడు.” మానవసేవ” పత్రిక సంపాదకులు. స్వాతంత్ర్య సమర యోధుడు, బహు భాషావేత్త. బ్రహ్మ సమాజం మతస్థుడిగా తన గురువు అయిన కందుకూరి వీరేశలింగం పంతులుగారి కన్నా ముందే జంధ్యాన్ని పరి త్యజించారు. స్త్రీ విద్యను ప్రోత్సహించారు. వితంతు వివాహాలు జరిపించారు.ఇతర కులస్థులతో తన పెద్ద కుమారునికి వివాహం జరిపించారు. చింతా శేషయ్య అనే అట్టడుగు కులస్థుడికి తన యింట్లో నివాసం ఏర్పరిచి బ్రహ్మ మతస్థుడిగా తీర్చిదిద్దారు. ఇక సాహిత్యం విషయానికి వస్తే...నాళం కృష్ణారావు అద్భుతమైన భావుకుడు.బాలసాహిత్యంలో నాళంది అగ్రస్థానం. ప్రకృతి కవిత్వంలో , భావ కవిత్వంలో నాళంది అందె వేసిన చేయి. అయన పద్యాలు తెలుగు భాషకు సొబగులు. వాటిని చదివితే తెలుగు భాష సుపరిచితమై, పద్య రచనా పాటవం పెరుగుతుంది. వినూత్న భావాలు మదిలో మెదలుతాయి. చిన్న చిన్న కథల్ని తేటగీతి పద్యాల్లో చెప్పటం నాళం ప్రత్యేకత.ముఖ్యంగా పిల్లలకు తేలికగా అర్థమయ్యే రీతిలో పద్యాలు రచించారు. చిన్ని చిన్ని పదాలతో తేట తెలుగు పలుకుల రుచి చూపించారు. తేటగీతులలో అద్భుత కావ్యరచనలు చేశారు.నాళం కృష్ణారావు 1881 జనవరి 18 తేదీన నాళం కామరాజు, లక్ష్మమ్మల చివరి సంతానంగా తూర్పుగోదావరి జిల్లా మండపేట గ్రామంలో జన్మించారు. 1911-15 ప్రాంతాలలో ఆయన నిర్వహించిన తొలి తెలుగు సచిత్రమాస పత్రిక ‘మానవ సేవ’. పుస్తక పఠనాసక్తిని కలిగించేందుకు 1898వ సంవత్సరంలో రాజమహేంద్ర వరంలో వీరేశలింగం గ్రంథ భాండాగారాన్ని నెలకొల్పారు. అదే క్రమంగా వృద్ధి చెంది వసురాయ గ్రంథ మండలిగా మారింది. దానికే సర్వజన గ్రంథ మండలి అనే పేరు కూడా వచ్చింది. ఎలాంటి విచక్షణకు తావు లేకుండా సమాజం లోని సర్వ సభ్యులకు గ్రంథాలయం ప్రవేశాన్ని కలిగించింది. కృష్ణారావు పదిహేడో ఏట రాజమండ్రిలో గౌతమీ గ్రంథాలయాన్ని స్థాపించారు. ఈ గ్రంథాలయమే ఈ నాటికీ అదే పేరుతో ఆంధ్ర దేశంలోని విలువైన, ప్రముఖమైన గ్రంథాలయాల్లో ఒకటిగా విరాజిల్లుతున్నది. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అధ్యక్షులుగా, నాళం కృష్ణారావు కార్యదర్శిగా ఉన్న రోజుల్లో స్వర్ణయుగాన్ని చూసింది గౌతమి. శ్రీకృష్ణరాయ ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని సంకలనం చేశారు. కందుకూరి వీరేశలింగం పంతులు స్థాపించిన హితకారిణీ సమాజానికి, వీరేశలింగ పాఠశాలకు పంతులు తర్వాత జీవితాంతం అధ్యక్షులుగా పని చేశారు.ఆయన రాసిన ‘గాంధీ విజయధ్వజ నాటకం’ (1921), ‘గాంధీ దశావతార లీలలు’ (1932) గ్రంథాలను బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించింది. పదివేల సామెతలు జాతీయ లోకోక్తులు పేరుతో సేకరించారు. కృష్ణారావు లాఠీఛార్జి, జైలు జీవితం మరొక పార్శ్వం సాహిత్యం. బాల్యం నుండి తుదిశ్వాస వరకు తేటగీతులలో కావ్య రచన చేశారు. కృష్ణారావు ఆశలన్నీ భావిభారత పౌరులయిన పిల్లల పైనే ఉండేవి. అందుకే ఆయన కావ్యనాయకుడు పిల్లవాడు. ఆయా ‘గోరుముద్దలు’, ‘మీగడ తరగలు’, ‘వెన్నె బడుగలు’, ‘పాల తరగలు’ ‘తేనె చినుకలు’ తినిపిం చారు. ‘వెన్నెల వెలుగులు’, ‘విరిదండ’, ‘దీపావళి’ ‘పాపాయి’ లను అందించారు.
మీగడ తరకలు (కవితాసంకలనం)
గోరుముద్దలు, వెన్న బుడగలు, పాల తరకలు, తేనె చినుకులు, వెన్నెల వెలుగులు, విరిదండ, దీపావళి, ముద్దు - పాపాయి, గ్రంథాలయ సూక్తులు, మిత్ర లేఖావళి, అనుతాపము, దేశమాత పరిదేవనము, వితంతు వివాహ చరిత్ర, స్త్రీల యెడ పురుషుల గావించు, పంచ మహా పాతకాలు, ప్రేమ సాగరము, తెలుగు జాతీయములు, శ్రీ కృష్ణరాయాంధ్ర విజ్ఞాన సర్వస్వము, గాంధీమహాత్ముని దశావతార లీలలు తదితర రచనలు చేశారు. వీటిలో కొన్ని పుస్తకాలను గుంటూరులోని బొమ్మిడాల ఛారిటబుల్ ట్రస్ట్ వారు 2011 లో పునర్ముద్రణ గావించారు. ఆయన సతీమణి నాళం సుశీలమ్మ తమ విదేశీ వస్త్రాలన్నీ దహనం చేసి, మహాత్ముడు రాజమండ్రి వచ్చినప్పుడు ఆయనకు పండ్లరసం అందించారు. కృష్ణారావు నిరాడంబరుడు. కీర్తికాంక్షా రహితుడు.‘సేవ’కే ప్రాధాన్యం ఇచ్చిన మనిషి. తమ అనంతరం మానవసేవ చేయాల్సిందిగా, తన తనయ కళాప్రపూర్ణ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మను నిర్దేశించారు.1961 మార్చి 17 న మరణించారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్ 9440595494**

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 18 జనవరి 2026


## టిడిపి నేతల వైసిపి గుండాల దాడి

### ఒకరు మృతి..మరో ఇద్దరికి తీవ్ర గాయాలు




**కాకినాడ,జనవరి17(నినాదం):** జిల్లాలోని తుని ప్రాంతంలో వైసీపీ నేతలు బరితెగించారు. కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామంలో కనుమ పండుగ రోజు ఘోరం జరిగింది. పుట్టినరోజు వేడుకలకు వెళ్లి తిరిగి వస్తున్న టీడీపీ నేతలపై కొందరు వైసీపీ కార్యకర్తలు విచక్షణా రహితంగా దాడి చేశారు. మాటువేసి మరీ కత్తులు, ఇనుప రాడ్లతో ముగ్గురు వ్యక్తులపై దాడి చేశారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వైసీపీ నేతల దాడిలో లాలం బంగారయ్య(30) అనే టీడీపీ నేత తీవ్రమైన కత్తిపోట్లతో నేలకొరిగాడు. వెంటనే ఆయన్ను తుని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కొద్ది నిమిషాల్లోనే మృతిచెందాడు. గాయపడిన ఇద్దరు టీడీపీ నేతలు ప్రస్తుతం.. కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో శ్రీరామ్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.శుక్రవారం రాత్రి ఓ టీడీపీ నేత పుట్టినరోజు వేడుకల నుంచి తిరిగి వస్తుండగా.. సుమారు 20 మంది మంది కలిసి కత్తులు, ఇనుప రాడ్లతో వారిపై దాడి చేశారు. ఇరు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఘటన తర్వాత గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు పరారైనట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. టీడీపీ నేతలపై దాడితో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టీడీపీ నేతలపై దాడి ఘటన జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది.

## నచ్చజెప్పేందుకు వెళ్లిన పాపానికి..దాడి



**కాకినాడ,జనవరి17(నినాదం):** తొండంగి మండలం ఏ.కొత్తపల్లి తూర్పు వీధిలో వైసీపీ శ్రేణులు రెచ్చిపోయారు. గుండాట డబ్బుల పంపకాల్లో వైసీపీలో రెండు వర్గాల మధ్య వివాదం చెలరేగింది. ఘర్షణ తీవ్రస్థాయి చేరడంతో వారికి నచ్చజెప్పేందుకు వెళ్లిన టీడీపీ నేతలపైనే వైసీపీ కార్యకర్తలు తిరిగి దాడి చేశారు. వీరిని ఒక వర్గంగా భావించి బీరు బాటిళ్లు, కర్రలు, రాళ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో టీడీపీకి చెందిన కొంజర్ల గోవిందు, నామాల గోపికి గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వైకాపా హయాంలో వైశ్యుల అభివృద్ధి శూన్యం: రాకేశ్

**అమరావతి,జనవరి17(నినాదం):** ఈ నెల 20న కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ కోరారు. జీవో నంబర్ 15తో అమ్మవారి ఆత్మార్పణ కార్యక్రమం ప్రభుత్వ అధికారిక కార్యక్రమమైందని తెలిపారు. వైకాపా హయాంలో దేవాదాయశాఖ మంత్రిగా పనిచేసిన వెల్లంపల్లి.. వైశ్యులకు, కన్యకాపరమేశ్వరి ఆలయాలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో 20న అధికారిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పొట్టిశ్రీరాములు 58 రోజుల దీక్షకు ప్రతీకగా మార్చి 16న అమరావతిలో 58 అడుగుల విగ్రహావిష్కరణ చేయనున్నట్లు డూండి రాకేష్ వెల్లడిరచారు. కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు పెద్దపీట వేస్తోందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండను .. వాసవీ పెనుగొండగా పేరుమార్పు చేయడం ఆనందదాయకమన్నారు.

## ములుగు వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**ములుగు, జనవరి 17(నినాదం):** ములుగు మున్సిపాలిటీలో వార్డులకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన రాజకీయ పార్టీల సమక్షంలో కలెక్టర్ దివాకర్ టీఎస్ రిజర్వేషన్లను వెల్లడిరచారు. వార్డుల వారీగా రిజర్వేషన్లు.. ఎస్టీ: 1వ వార్డు(మహిళ), 20వ వార్డు (జనరల్)ఎస్సీ: 2వ వార్డు (మహిళ), 5వ వార్డు(జనరల్), 13వ వార్డు (జనరల్)బీసీ: 11వ వార్డు (జనరల్), 15వ వార్డు (మహిళ ), 17వ వార్డు (జనరల్), 18వ వార్డు (మహిళ), 6వ వార్డు (జనరల్)ఇతరులు: 3వ వార్డు (మహిళ ), 4వ వార్డు (మహిళ), 7వ వార్డు (జనరల్), 8వ వార్డు (మహిళ), 9వ వార్డు (మహిళ), 10వ వార్డు (మహిళ), 12వ వార్డు (జనరల్), 14వ వార్డు (మహిళ ), 16వ వార్డు (జనరల్ ), 19వ వార్డు (జనరల్)కు రిజర్వేషన్ అయ్యాయి.

## ప్రైవేట్ బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం



**కర్నూలు, జనవరి 17(నినాదం):** ప్రైవేట్ బస్సుకు తృటిలో పెనుప్రమాదం తప్పిన ఘటన శనివారం కర్నూలు జిల్లా మంత్రాలయంలో జరిగింది. మంత్రాలయం నుండి బెంగళూరుకు వెళుతున్న కర్నాటక ప్రైవేట్ ట్రావెల్ బస్సులో పత్తికొండ పట్టణ సవిరీపంలోని ఉరుకుంద ఈరన్న స్వామి టెంపుల్ దగ్గర స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. స్థానిక వివరాల మేరకు బస్సు కెఎ 25 డి 4503 బస్సు డ్రైవర్ బస్సులో మంటలను ముందుగా గుర్తించి అప్రమత్తమై ప్రయాణికులను బస్సు నుండి దించేశారు. రేడియేటర్ దగ్గర విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు వ్యాపించాయని డ్రైవర్ చెబున్నారు. పత్తికొండ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. బస్సులోని ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

# 28 నుంచి 31వరకు మేడారం జాతర

**-కాకతీయ రాజుతో పోరాడి నేలకొరిగిన కోయరాజులు**

**-నాటినుంచే మేడారం జాతరకు శ్రీకారం**



**ములుగు,జనవరి17(నినాదం):** రెండేళ్లకోమారు జరిగే మేడారం జాతర ఈ యేడు జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు జరుగుతుంది. జాతర మొదటి రోజైన 28న కన్నేపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకు వస్తారు. అదే రోజు కొండాయి నుండి గోవిందరాజులును, పూనుగుండ్ల నుండి పడిగిద్ద రాజులను గద్దెలపై ప్రతిష్టింప చేస్తారు. రెండవ రోజున 29నసమ్మక్కను చిలుకల గుట్ట నుండి పూజార్లు తీసుకోని వచ్చి గద్దెపై ప్రతిష్టింప చేస్తారు. మూడో రోజున శుక్రవారం పూర్తి మొక్కుల చెల్లింపు, నాలుగవ రోజు సాయంత్రం దేవ దేవతలను తిరిగి వన ప్రవేశం చేస్తారు. వంశపారంపర్యంగా వస్తున్న ఆదివాసులే పూజార్లు కావడం ఈ జాతర పూర్తిగా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం నిర్వహించడం ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లము) నైవేద్యంగా సమర్పించుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో జరిగే అతిపెద్ద, విశిష్ట ఆదివాసిల జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరుగుతుంది. ఈ సంవత్సరం జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల నుంచి సుమారు కోటిన్నరకు పైగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఇది ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరొందింది. 12వ శతాబ్దంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల ప్రాతంలోని పొలవాసను పాలించే ఆదివాసి దొర మేడరాజు ఏకైక కుమార్తె సమ్మక్కను ఆయన మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజు కిచ్చి వివాహం చేశారు. ఈ దంపతులకు సారలమ్మ, జంపన్న ఇద్దరు సంతానం. కాకతీయులకు ప్రతీ సంవత్సరం చెల్లించే కప్పం కట్టలేదన్న కారణంతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తుతాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు మేడారం పోయి అజ్ఞాత వాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే పగిడిద్దరాజు కాకతీయుల సామంతునిగా వుంటూ కరువు కాటకాల కారణంగా కప్పం కట్టలేక పోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ ఆదివాసిల సార్వభౌమునికి వ్యతిరేకంగా తిరుగుబాటు భావాజాలాన్ని నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణాలతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంపై దండెత్తుతాడు. సాంప్రదాయ ఆయుధాలు ధరించి పోరాడిన పగిడిద్దరాజు, సమ్మక్క, సారక్క, జంపన్న, గోవిందరాజులు వీరోచితంగా పోరాటం చేసినప్పటికీ సుశిక్షుతులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు. అప్పటి నుంచి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది.ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది. ఆదివాసి మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాపరుద్రుడు ఆశ్చర్యచకితుడు అవుతాడు. చివరికి సమ్మక్కను కాకతీయుల సైన్యం వెనుక వైపు నుండి బరిసెతో పొడుస్తారు. శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుకల గుట్టవైపు వెళుతూ మార్గమధ్యములోనే అదృశ్యమవుతుంది. సమ్మక్కను వెతుక్కుంటూ వెళ్ళిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు. కానీ ఆ ప్రాంతంలో ఒక పుట్ట

దగ్గర పసుపు, కుంకుమలు గల కుంకుమ భరణ లభిస్తుంది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క - సారలమ్మ జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. గిరిజనుల ఆచారం మేరకు ఈ సంప్రదాయ జాతరకు ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు

చేసింది. గద్దెలను కొత్తగా నిర్మించింది. ఈ పనులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదివారం ప్రారంభిస్తారు.

# తిరుగు ప్రయాణంలో జనం

## రద్దీ తట్టుకునేలా ట్రాఫిక్ మళ్లింపు



**నల్లగొండ,జనవరి17(నినాదం):** సంక్రాంతి రద్దీ నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. పండగ అనంతరం ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. ఎన్‌హెచ్-65 విస్తరణ పనుల దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. చిట్యాల, పెద్దకాపర్తి, కొర్లపహాడ్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు ఉండటంతో.. పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించారు. గుంటూరు నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. గుంటూరు-మిర్యాలగూడ- హాలియా- చింతపల్లి- మాల్ వీరీదుగా హైదరాబాద్‌కు వాహనాల మళ్లింపు చేపట్టారు. మాచర్ల- సాగర్- పెద్దవూర- చింతపల్లి- మాల్ వీరీదుగా వాహనాలను దారి మళ్లిస్తున్నారు. విజయవాడ నుంచి వచ్చే భారీ వాహనాలు కోదాడ- మాల్ వీరీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తున్నారు. ఎన్‌హెచ్-65పై ట్రాఫిక్ జామ్ ఏర్పడితే చిట్యాల నుంచి భువనగిరి వీరీదుగా వాహనాలను దారిమళ్లించనున్నారు.

# మేడారం జాతరకు దగ్గరపడుతున్న ఘడియలు

## భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులకు ప్లాన్



**వరంగల్,జనవరి(నినాదం):** ఆసియా ఖండంలోనే అతిపెద్ద మహోత్సవం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు శరవేగంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇంటిల్లిపాది తరలివెళ్లి మొక్కులు చెల్లించడం ఆనవాయితీ. రెండేళ్లకోసారి జరిగే ఈ జాతర సవిరీపిస్తున్న వేళ ఇప్పటికే చాలా మంది భక్తులు మేడారం బాట పడుతున్నారు. ఈనెల 28, 29, 30, 31 తేదీల్లో మహాజాతర జరగనుండగా భక్తులను తరలించేందుకు ఆర్టీసీ అధికారులు సమాయత్తం అవుతున్నారు. జాతర జరిగే మూడు రోజుల ముందు నుంచే ప్రత్యేకంగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. భూపాలపల్లి ఆర్టీసీ డిపో నుంచి వివిధ ప్రాంతాల వీరీదుగా మేడారానికి భక్తులతను సురక్షితంగా తరలించేందుకు భూపాలపల్లి ఆర్టీసీ డిపో అధికారులు సన్నద్ధమయ్యారు. ఈ నెల 25 నుంచి మొదలై జాతర మొదలు ఫిబ్రవరి 1 వరకు ప్రత్యేక బస్సులను నడిపించనున్నారు. 8 రోజుల పాటు భక్తులను తరలించేందుకు ప్రత్యేకంగా 340 బస్సులను సిద్ధం చేశారు. రోజుకు సుమారు 50 ట్రిప్పులను నడిపించనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఇందుకు నాలుగు టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. సకాలంలో ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయడంలో గతంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వినిపించాయి. ఫలితంగా ప్రైవేటు వాహనాల్లోనే భక్తులు తరలివెళ్లడంతో అతి తక్కువ మంది ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఎదురైందనే ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం మహిళల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఈ జాతరలో ఆర్టీసీలో ఉచిత ప్రయాణాలను కల్పించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న తరహాలోనే సూపర్ లగ్జరీ బస్సులు మినహా ఎక్స్‌ప్రెస్, ఆర్డీనరీల్లో మేడారానికి తరలివెళ్లే భక్తులకు ఉచిత ప్రయాణ సదుపాయం ఉంటుందని అధికారులు వెల్లడిరచారు. అయితే, చార్జీల పెంపు ఉంటుందనే చర్చ సాగతుండగా వాటిపై ప్రభత్వం ఇప్పటికి స్పష్టతనివ్వలేదు. గత జాతర మాదిరిగానే చార్జీలను అమలు చేస్తారా.. లేదా పెంచుతారా? అనే విషయం తెలియాల్సి ఉంది. మరోవైపు 340 బస్సులను ఏర్పాటు చేస్తున్న అధికారులు వీటిని సమయానుకూలంతో పాటు ప్రయాణికలకు సరిపడా బస్సులను సకాలంలో అందుబాటులో ఉంచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలనే డిమాండ్‌వ్యక్తమవుతోంది.

# జిల్లాలో పురపాలక ఎన్నికల హీట్

## నేతల్లో మొదలైన కోలాహలం




**మహబూబాబాద్,జనవరి17(నినాదం):** జిల్లాలోని ఐదు పురపాలక సంఘాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. పురపాలక ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ వెలువడనుండడంతో పాటు, రిజర్వేషన్లు కూడా కొలిక్కి వచ్చాయి. దీంతో పట్టణాల్లో సందడిమొదలయ్యింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల పురపాలక సంఘాల్లో సామాజిక వర్గాల వారీగా వార్డుల సంఖ్య కోటాను ప్రకటించింది. దీంతో ఆశావాహులు ఏ వార్డులు ఏ కేటగిరికి రిజర్వు కావచ్చు అంటూ అంచనాలు వేస్తున్నారు. దీంతో పట్టణాల్లో సర్వత్రా వార్డుల రిజర్వేషన్లపై చర్చకొనసాగుతుంది. 2011 జనాభా ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ రిజర్వేషన్లను నిర్ణయించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పురపాలక సంఘం అధికారులు కూడా వార్డుల రిజర్వేషన్ల ఖరారుకు కసరత్తులు చేసి సంబంధిత వివరాలను జిల్లా కలెక్టర్‌కు అందించినట్లు సమాచారం. సమావేశాలు.. సంప్రదింపులు వార్డు కౌన్సిలర్లు, ఛైర్మన్లు/ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారు కానప్పటికీ ఇప్పటికే ప్రధాన పార్టీల నాయకులు ఆశావాహుల నుంచి పేర్లను తీసుకోవడంతో పాటు గెలుపు గుర్రాలు ఎవరనే అంశాలపై దృష్టి సారించారు. కాంగ్రెస్, భారాస, భాజపా, సీపీఐ, సీపీఎం పార్టీలు పుర ఎన్నికలకు సై అంటూ అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. అధికార పార్టీ పురపాలక సంఘాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఇటీవల మహబూబాబాద్, డోర్నకల్‌లో పర్యటించి అభివృద్ధి పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించి పట్టణంలోని కార్యకర్తలతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశంచేశారు. గత నెలలో బిఆర్స్ నేత కేటీఆర్ సర్పంచుల సన్మాన కార్యక్రమానికి హాజరై పురపాలికల్లో కూడా భారాస విజయం సాధించేందుకు సమష్టి కృషి చేయాలంటూ ముఖ్యనేతలకు సూచించి ఉత్సాహాన్ని నింపారు. భాజపా నాయకులు సైతం జిల్లా, పురపాలక సంఘాలవారీగా సమావేశాలను నిర్వహిస్తున్నారు. సీపీఐ, సీపీఎం పార్టీలు కూడా పోటీకి మేము సై అంటూ వార్డుల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించారు.

## ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్ళు

**కర్నూలు, జనవరి 17(నినాదం):** నగరపాలక సంస్థకు రావాల్సిన ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లను నగరపాలక సిబ్బంది వేగవంతం చేశారు. బకాయిలు చెల్లించని వ్యాపారులపై సిబ్బంది కఠిన చర్యలు చేపడుతున్నారు. పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించని దుకాణదారులపై నిబంధనల ప్రకారం చర్యలు కొనసాగుతున్నట్లు సిబ్బంది తెలిపారు.ఈ క్రమంలో శనివారం షరాఫ్ బజార్ పరిధిలో సుమారు రూ.15 లక్షల ట్రేడ్ లైసెన్స్ బకాయిలు చెల్లించని 196 దుకాణాలకు క్లోజర్ నోటీసులు జారీ చేశారు. అలాగే క్లోజర్ నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయిలు చెల్లించకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్న మూడు షాపులను సీజ్ చేశారు. మున్సిపల్ నిబంధనలను అతిక్రమిస్తూ వ్యాపారాలు నిర్వహించడం చట్ట విరుద్ధమని, బకాయిలు చెల్లించని పక్షంలో మరింత కఠిన చర్యలు తప్పవని ప్రజారోగ్య సిబ్బంది హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ బకాయిలు చెల్లించడం ప్రతి వ్యాపారి బాధ్యత అని పేర్కొంటూ, వెంటనే బకాయిలు చెల్లించి సహకరించాలని నగరపాలక సిబ్బంది వ్యాపారులను కోరారు. నగర అభివఅద్ధి, పారిశుధ్య నిర్వహణతో పాటు ప్రజా సౌకర్యాల నిర్వహణకు ఈ వసూళ్లు ఎంతో కీలకమని వివరించారు. శానిటేషన్ ఇంస్పెక్టర్ రమేష్ బాబు, ఆర్.రాజు, పాల్గొన్నారు.

## గుజరాత్‌లో మారుతి సుజుకీ భారీ పెట్టుబడి

### రూ.35 వేల కోట్లతో కొత్త కార్ల తయారీ పరిశ్రమ



**గాంధీనగర్,జనవరి17(నినాదం):** ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ గుజరాత్‌లో మరో ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. ఖోరజ్ వద్ద రూ.35 వేల కోట్ల వ్యయంతో కొత్త కార్ల తయారీ పరిశ్రమను నెలకొల్పనుంది. ఏటా 10 లక్షల కార్ల తయారీ లక్ష్యంగా ఏర్పాటువుతున్న ఈ ప్లాంట్ ద్వారా 12 వేలమందికి నేరుగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇందుకోసం గుజరాత్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 1750 ఎకరాలను మారుతీ సుజుకీకి కేటాయించింది.గాంధీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ఎండీ హితాచీ తకేయూచీ పెట్టుబడుల ధ్రువీకరణ పత్రాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌కు అందజేశారు. భారత ఆటోమొబైల్ హబ్స్‌లో గుజరాత్ ఒకటిగా నిలిచిందని, ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని సీఎం 'ఎక్స్' వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారత్-జపాన్ భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం హర్ష్ సంఘ్వీ, మారుతీ సుజుకీ ప్రతినిధులు పాల్గొన్నారు. 1983లో మారుతీ సుజుకీ దేశీయంగా తన కార్యకలాపాలను ప్రారంభించింది. హరియాణాలోని గురుగ్రామ్‌లో తొలి ఎ÷-లాంట్‌ను నెలకొల్పింది. తర్వాత తన ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకుంటూ వచ్చింది. గుజరాత్‌లో ఇది వరకే ఒక ఎ÷-లాంట్ నెలకొల్పిన ఆ కంపెనీ.. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా కార్ల తయారీని చేపట్టేందుకు కొత్త ఎ÷-లాంట్ ఏర్పాటుకు పూనుకుంది. ఏటా 40 లక్షల కార్ల తయారీని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం 17 మోడళ్లను 650 రకాల వేరియంట్లను మారుతీ దేశ, విదేశీ మార్కెట్లలో విక్రయిస్తోంది. 2025లో 22.55 లక్షల కార్లను మారుతీ ఉత్పత్తి చేసింది.

## ఆర్టీసీ బస్సులను వినియోగించుకోండి

### కొత్త బస్సులకు మంత్రి అచ్చన్న ప్రారంభం




**శ్రీకాకుళం,జనవరి17(నినాదం):** ప్రజలు బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివఅద్ధి మత్స్యశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శనివారం టెక్కలిలో పోలీస్ స్టేషన్ దగ్గర ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులను పూజలు నిర్వహించిన అనంతరం జెండా ఊపి 7 బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ బస్సులు శ్రీకాకుళం-1, 2 టెక్కలి డిపోలకు చెందిన వివిధ రూట్లకు సర్వీసు అందిస్తాయన్నారు. టెక్కలి - శ్రీకాకుళం -అమలాపురం మార్గంలో ఒక కొత్త సూపర్ లగ్జరీ బస్సు, టెక్కలి - విశాఖపట్నం - ఇచ్ఛాపురం మార్గంలో ఒక కొత్త ఎక్స్ ప్రెస్, టెక్కలి, విశాఖపట్నం, ఇచ్ఛాపురం మార్గంలో ఒక కొత్త బస్సు, శ్రీకాకుళం, విజయవాడ మార్గంలో ఒక కొత్త సూపర్ లగ్జరీ బస్సు, శ్రీకాకుళం -విజయనగరం మార్గంలో ఒక ఎక్స్ ప్రెస్, శ్రీకాకుళం - బత్తిలి మార్గంలో ఒక అ÷-దదె ప్లలె వెలుగు, శ్రీకాకుళం ? విశాఖపట్టణం మార్గంలో ఒక అ÷-దదె అల్ట్రా డీలక్స్ బస్సులు ఆయా రూట్లలో ప్రజలకు సర్వీసులు అందిస్తాయన్నారు. ఇందులో మూడు బస్సులు అద్దెవని, నాలుగు బస్సులు ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడిరచారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలు బస్సుల సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని సర్వీసులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వర ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బాగాది శేషగిరిరావు,పిసకాన అజరు కుమార్, కోల లవకుమార్, లాడి శ్రీనివాసరావు, హనుమంతు రామకఅష్ణ, కెల్లి శ్రీరాములు, ఆర్ఎం, శ్రీకాకుళం 1,2 టెక్కలి డిపోల మేనేజర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.